RNI : APTEL / 2023 / 89152

ONE click

ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 233    శుక్రవారం 04 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.




## చంద్రబాబు అపర భగీరథుడు: పోలవరం జలాలకు పూజలు చేసి, జగన్‌పై విరుచుకుపడ్డ వర్మ

కత్తిపూడి సమీపంలో పోలవరం కాలువ జలాలకు పూజ చేసిన వర్మ

పట్టిసీమ ప్రాజెక్టును తలపెట్టినప్పుడు

జగన్ వెకిలి నవ్వులు నవ్వారని మండిపాటు

వైసీపీ హయాంలో పురుషోత్తపట్నం పనులను పక్కన పెట్టారని విమర్శ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ అపర భగీరథుడిగా అభివర్ణించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం జలాలను మళ్లించి ఉత్తరాంధ్ర



## రైతుల భవిష్యత్తుకు భరోసా

– శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

గొడ్డలి పార్టీ పాలనలో పోలవరం ప్రాజెక్టులో రెండుశాతం పనులైనా పూర్తి చేశారా? అని ప్రశ్నిస్తున్నా. కొండలను, కోనలను దాటించి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తెచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుంది. ఉత్తరాంధ్ర చరిత్రలో ఇది మర్చిపోలేని రోజు. రైతుల భవిష్యత్తుకు భరోసానిచ్చేది పోలవరం ప్రాజెక్టు. పోలవరం ఎడమ కాలువను పూర్తి చేయాలని ఉత్తరాంధ్ర నేతలం.. చంద్రబాబును కోరాం. రెండేళ్లలో పూర్తిచేసి రైతులకు అంకితం చేశారు. మంత్రి రామానాయుడు రాత్రింబవళ్లూ పోలవరం పనుల కోసం కష్టపడ్డారు. ఎడమ కాలువ ద్వారా.. అనకాపల్లి జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. విశాఖకు తాగునీరు, పరిశ్రమలకు కావాల్సిన నీరు లభిస్తుంది.

# వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపై వైకాపా దుష్ప్రచారం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

జలాశయాల్లో నీళ్లున్నా పంటలకు ఇవ్వట్లేదని గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని సీఎం చంద్రబాబు (జష్ఠుఅఐతీఝఝఎబ) దుయ్యబట్టారు. వాటిని సమర్థంగా తిప్పికొట్టడంతోపాటు ప్రజలకు వాస్తవ పరిస్థితులు వివరించాలని మంత్రులను ఆదేశించారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం మంత్రులతో సీఎం మాట్లాడారు. తాము చేసిన ప్రారంభోత్సవాలను వారి ఘనతగా గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ ప్రచారాలు చేయడంలో వైకాపా ముందుంటుందన్నారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపై ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన ప్రతి మంచీ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారికి అన్ని వాస్తవాలు చెప్పాలన్నారు. ఈ సందర్భంగా జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజినీరింగ్ అధికారులను సీఎం అభినందించారు.



రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సమాచారం అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు వివరించేందుకు అందరినీ భాగస్వాముల్ని చేద్దామన్నారు. నిత్యావసర ధరలు పెరగకుండా చూడాలని మంత్రులకు సీఎం సూచించారు. రైతు బజార్లలో బియ్యం తక్కువ ధరకు ఇస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల తెలిపారు. మిగిలిన వాటి ధరల నియంత్రణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. సీడ్ బాల్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందేలా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాల్లో జఠిల సమస్యల పరిష్కారానికి వారిదే బాధ్యతని చెప్పారు. నరసాపురంలో ప్రజల అధీనంలో ఉన్న 6 వేల ఎకరాలకు పట్టాలు లేవని, రెండు నెలల్లో సమస్య పరిష్కారించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి భూములు ఎక్కడున్నాయో గుర్తించి పట్టాలివ్వాలన్నారు. సూర్యఘర్ వినియోగంలో 4వ స్థానంలో ఉన్న ఏపీ మొదటి స్థానానికి రావాలన్నారు. 20 లక్షల కనెక్షన్లయినా వాడుకోవాలన్నారు.

### స్థానిక ఎన్నికలన్నీ ఈ ఏడాదిలోపు పూర్తిచేయాలి

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలన్నీ ఈ ఏడాదిలోపు పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. వచ్చే ఏడాదికి ఏ ఎన్నికా మిగలకుండా కోర్టు సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. కోర్టు కేసులున్న 23 మున్సిపాలిటీలతో పాటు మిగిలిన 100 చోట్ల కూడా ఎన్నికలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.



## 26 నెలల్లో పూర్తిచేశాం

‘ఎక్స్’లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిన పోలవరం ఎడమ కాలువ పనులను కూటమి సర్కారు 26 నెలల్లోనే పూర్తిచేసింది. 213 కిలోమీటర్ల పొడవున్న పోలవరం ఎడమ కాలువ... ఏలేరు, పంపా, తాండవ, వరహా నదులను దాటుకుంటూ కాకినాడ, అనకాపల్లి జిల్లాల వ్యవసాయ అవసరాలను తీర్చటమే కాకుండా

2

## జలవనరుల చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయం

– జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

గతంలో వైకాపా నేత జగన్ అసెంబ్లీ సాక్షిగా పట్టిసీమను వట్టిసీమన్నారు. పురుషోత్తపట్నం పనికిరాదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పైపులను పీకేస్తానన్నారు. వారు పీకేస్తామని చెప్పిన పైపులే నేడు కృష్ణా డెల్టాకు దాహార్తిని తీరుస్తున్నాయి.. ఉత్తరాంధ్రకు నీరందిస్తున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టులో ఒక తట్ట మట్టిపని చేయలేదు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువకు నీరు ఇవ్వడం.. జలవనరుల చరిత్రలో సువర్ణాధ్యాయం. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదాకా వేచిచూడకుండా పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు, పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా ఉత్తరాంధ్రకు నీరివ్వాలన్న చంద్రబాబు విజన్, ముందు చూపువల్లే ఇది సాధ్యమైంది.



## అక్టోబరు నుంచి కొత్త పింఛన్లు: మంత్రి లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ దశల వారీగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్టు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ (ఛీఱతీఱ ూశీఎవంష్ట) తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. అర్హులకు కొత్త పింఛన్లు అందించాలని మంత్రులకు సూచించారు. కేబినెట్ భేటీకి ముందు మంత్రులతో సమావేశమైన లోకేశ్.. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధమై.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అక్టోబరులోగా స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని, ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా త్వరగా పరిష్కరించి.. అన్ని స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మొదట పురపాలక ఆతర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ, అనంతరం పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. స్థానిక ఎన్నికలు వాయిదా పడితే ఫైనాన్స్ కమిషన్ నిధులు నిలిచిపోయి.. రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే దురుద్దేశంతో ప్రతిపక్షం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. విద్యాశాఖను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కుట్రలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మాట వినని అధికారులు, శాఖకు లేదా మంత్రికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించే అధికారుల విషయంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుందామని తెలిపారు.



## నేపాల్‌లో జల ప్రళయం.. బురదలో కూరుకుపోయిన పవర్ స్టేషన్

నేపాల్‌లో వరదలకు జెహ్రే పవర్ సబ్ స్టేషన్ పూర్తిగా ధ్వంసం

బురదలో కూరుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, యంత్ర పరికరాలు

వివిధ ప్రాజెక్టుల వద్ద 900 మంది కార్మికుల ఆచూకీ గల్లంతు

సహాయక చర్యల్లో పాల్గొంటున్న భారత్, చైనా బృందాలు

జల విద్యుత్‌పై ఆధారపడిన నేపాల్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర దెబ్బ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 03)

నేపాల్‌ను భారీ వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. ఆగస్టు 26న సంభవించిన ఆకస్మిక వరదల ధాటికి ఆ దేశంలోని జల విద్యుత్ రంగం తీవ్రంగా దెబ్బతింది. చైనా సరిహద్దుకు సుమారు 84 కిలోమీటర్ల దూరంలో ఉన్న గల్ఫీ ప్రాంతంలోని ‘జెహ్రే’ పవర్ సబ్‌స్టేషన్ పూర్తిగా నీట మునిగి బురదలో కూరుకుపోయింది.త్రిశూలి నదికి ఆనుకొని ఉన్న ఈ విద్యుత్ కేంద్రం మొత్తం బురదమయమైంది. ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర యంత్ర పరికరాలు ధ్వంసమై



## పాలన పక్కనపెట్టి ఈవెంట్ మేనేజ్‌మెంట్

చంద్రబాబుపై గుడివాడ అమర్నాథ్ విమర్శలు

పోలవరం పనులు పూర్తయినట్టు ప్రజలను మోసం చేస్తున్నారన్న గుడివాడ

నీటిని పంప్ చేస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శ

నిజమైన ప్రాజెక్టు నిర్మాణాన్ని గాలికి వదిలేశారని ఆరోపణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా పక్కనపెట్టి కేవలం ప్రచార ఆర్భాటాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తోనే ముఖ్యమంత్రి కాలం వెళ్లదీస్తున్నారని ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఇంకా ఏమాత్రం పూర్తి కాకపోయినా, అన్నీ పూర్తయినట్లు చిత్రీకరిస్తూ ప్రజలను దారుణంగా మోసం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్నాథ్ మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించడానికి కూటమి ప్రభుత్వం అంగీకరించడం



## మొదటిపేజీ తరువాయి

# చంద్రబాబు అపర భగీరథుడు: పోలవరం జలాలకు పూజలు చేసి, జగన్‌పై విరుచుకుపడ్డ వర్మ

ప్రాంతాన్ని చంద్రబాబు సస్యశ్యామలం చేశారని ప్రశంసించారు. కాకినాడ జిల్లా కత్తిపూడి సమీపంలో పోలవరం ఎడమ కాలువ జలాలకు ఈరోజు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వర్మ... చంద్రబాబు చేపట్టిన పాదయాత్రలోనే పురుషోత్తపట్నం ప్రాజెక్టు ఆలోచన రూపుదిద్దుకుందని గుర్తుచేశారు. ఆ తర్వాత రూ. 1,650 కోట్ల అంచనా వ్యయంతో సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేశారని, పిఠాపురంలోనే దీనికి శంకుస్థాపన జరిగిందని వివరించారు. ఈ ప్రాజెక్టు పనులను అడ్డుకోవడానికి, నిలిపివేయడానికి గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏకంగా కేంద్రానికి లేఖలు రాశారని మండిపడ్డారు. గతంలో పట్టిసీమ ప్రాజెక్టును తలపెట్టినప్పుడు జగన్ మోహన్ రెడ్డి వెకిలి నవ్వులు నవ్వారని, సుజల స్రవంతి ప్రాజెక్టును సైతం అడ్డుకుని ఉత్తరాంధ్రకు తీవ్ర ద్రోహం చేశారని నిప్పులు చెరిగారు. చంద్రబాబుకు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న అసూయతోనే పురుషోత్తపట్నం పనులను వైసీపీ హయాంలో పక్కనబెట్టారని విమర్శించారు.

పురుషోత్తపట్నం ప్రాజెక్టు వల్ల ఏలేరు ఆయకట్టు పరిధిలోని ఐదు నియోజకవర్గాల రైతులకు నిరంతర సాగునీరు అందుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాల్లో రెండు పంటలకు అవసరమైన నీరు సమకూరుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పురుషోత్తపట్నం నుంచి పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా 3,400 క్యూసెక్కుల నీరు అనకాపల్లికి చేరుకుందని, గ్రావిటీ ద్వారా తుని ప్రాంతానికి కూడా సాగునీరు సమృద్ధిగా వెళ్తోందని తెలిపారు.

# నేపాల్‌లో జల ప్రళయం.. బురదలో కూరుకుపోయిన పవర్ స్టేషన్

బురదలో కూరుకుపోయాయి. ప్రస్తుతం నేపాల్ సైనిక దళాల సహాయక చర్యల్లో నిమగ్నమై, బురదలో కూరుకుపోయిన యంత్రాలను వెలికితీసేందుకు శ్రమిస్తున్నాయి. నదీ తీరం వెంబడి ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపడిన విద్యుత్ తీగలు వరద ఉద్ధృతికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. వరద సంభవించిన సమయంలో విధుల్లో ఉన్న రమేశ్ అనే ఎలక్ట్రీషియన్ ఆ భయానక పరిస్థితులను వివరించారు. "ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వస్తోందన్న హెచ్చరికలతో ప్రాణాలు కాపాడుకోవడానికి కొండపైకి పరుగులు తీశాం. చూస్తుండగానే నీటి మట్టం అకస్మాత్తుగా పెరిగి, సబ్‌స్టేషన్‌ను పూర్తిగా ముంచేసింది" అని ఆయన తెలిపారు. స్టేషన్ గోడలపై పైకప్పు వరకు కనిపిస్తున్న నీటి మరకలు వరద బీభత్సాన్ని చాటిచెబుతున్నాయి.

ఈ విపత్తు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా వివిధ జల విద్యుత్ ప్రాజెక్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సుమారు 900 మంది కార్మికులు, ఉద్యోగుల ఆచూకీ ఆగస్టు 26 నుంచి లభించడం లేదు. వీరిలో అధిక శాతం మంది సొరంగాల్లో చిక్కుకుపోయి ఉంటారని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సహాయక చర్యల్లో నేపాల్ బృందాలకు భారత్, చైనాలకు చెందిన నిపుణులు కూడా సహకరిస్తున్నారు. జల విద్యుత్ ఉత్పత్తి, ఎగుమతులపైనే ప్రధానంగా ఆధారపడే నేపాల్ ఆర్థిక వ్యవస్థకు ఈ విపత్తు పెను సవాలుగా మారింది.

# పాలన పక్కనపెట్టి ఈవెంట్ మేనేజ్‌మెంట్

ద్వారా రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులను దారుణంగా వంచించిందని విమర్శించారు. సహజసిద్ధంగా గ్రావిటీ ద్వారా రావలసిన నీటిని పంపింగ్ సిస్టమ్ ద్వారా తెచ్చి, ఏదో గొప్ప ఘనత సాధించినట్లు ప్రచారం చేసుకోవడం కూటమి ప్రభుత్వ డ్రామాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. పోలవరం కాలువల నిర్మాణంలో చంద్రబాబు నాయుడి పాత్ర ఏమీ లేదని... దివంగత వైఎస్సార్, వైసీపీ అధినేత జగన్ హయాంలోనే మెజారిటీ పనులు పూర్తయ్యాయని చెప్పారు.

గతంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించినట్లే... చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును తన స్వార్థ రాజకీయాలు, కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం ఒక 'ఏటీఎం'లా వాడుకుంటున్నారని అమర్నాథ్ తీవ్ర ఆరోపణలు చేశారు. నిజమైన ప్రాజెక్టు నిర్మాణాన్ని గాలికి వదిలేసి, సొంత అనుకూల వర్గాలకు పనులు కట్టబెడుతూ, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో విద్యా, వైద్య రంగాల పురోగతికి జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే పునాదులు పడ్డాయని గుర్తుచేసిన ఆయన, కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచార ఆర్భాటాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.

# అక్టోబరు నుంచి కొత్త పింఛన్లు: మంత్రి లోకేశ్

ఇటీవల కొన్ని సమస్యలు ఒకరిద్దరు అధికారుల పనితీరుతోనే ఉత్పన్నమయ్యాయని అభిప్రాయపడ్డారు. వైద్య రంగంలో చిన్న పొరపాటు జరిగినా సోషల్ మీడియాలో.. ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ జరుగుతోందని, ఇలాంటి అంశాలపై కూడా మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. (సెప్టెంబరు 9న) అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, అన్యాయంగా నిర్బంధించి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని లోకేశ్ సూచించారు. నాటి దుశ్చర్య నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరును ప్రజలకు గుర్తు చేసేలా కార్యక్రమం ఉండాలన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున.. ముందస్తు ప్రణాళికలు, పొదుపు చర్యలతో సమస్యను అధిగమిద్దామని లోకేశ్ సూచించారు.

# 26 నెలల్లో పూర్తిచేశాం

విశాఖపట్నం నగర ప్రజల తాగునీటి భద్రతకు బలమైన ఆధారంగా నిలవనుంది. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల ఆకాంక్షలకు సజీవరూపంగా ఏలేరు, పంపా ఆయకట్టును స్థిరీకరిస్తూ పోలవరం ఎడమ కాలువ నుంచి గోదారమ్మ పరుగులు తీస్తున్న శుభతరుణాన ఈ ప్రజాకార్యం సాకారం కావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు. ప్రతి నీటిబొట్టునూ సద్వినియోగం చేసుకోవాలనే దృఢసంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఆ సంకల్పానికి పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు నీటి విడుదల కార్యక్రమమే నిదర్శనం. ఉత్తరాంధ్ర జీవనాడి లాంటి ఈ కాలువ నిర్మాణపనులు వేగంగా

# శ్రీగిరిలో నేడు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ఉదయం 8 గంటలకు గోపూజ**
**శ్రీవారికి 21 రకాల ప్రసాదాలు నివేదన**
**యాదవ రాజులకు సన్మానం**
**ఉదయం 10 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)**



ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు శ్రీ కృష్ణాష్టమి, గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోపూజ, శ్రీవారికి 21 రకాల ప్రసాదాలను నివేదన చేయడంతో పాటు యాదవ రాజులను సత్కరించనున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అలాగే శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీ గిరి దేవస్థానంలో మహిళలచే సామూహిక కుంకుమార్చన (వరలక్ష్మి వ్రతం) నిర్వహించడం జరుగుతుందని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ మాత అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

# మోటుపల్లిల్లో ఒక నెల, ఒక గ్రామం



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 3)**

రెవెన్యూపరమైన. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం 'ఒక నెల ఒక గ్రామం. నాలుగు సార్లు సందర్శన' కార్యక్రమాన్ని మోటుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నామని మండల తాహసిల్దార్ జె.ప్రభాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అక్టోబర్ నెలలో మోటుపల్లి గ్రామంలో ఈ కార్యక్రమం జరుగుతోందని,రెవెన్యూ అధికారులు గ్రామానికి వచ్చి ప్రజలు, రైతుల నుంచి రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రభాకరరావు, విఆర్ఓ నాగరాజు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువు సెప్టెంబర్ 10 వరకు పొడిగింపు

**సెప్టెంబర్ 5, 6 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో అదనపు ప్రత్యేక ప్రచార దినాలు**
**అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరించనున్న బీఎల్‌ఓలు**
**అర్హులందరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి**
**మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత విజ్ఞప్తి**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 3)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు అర్హులైన పౌరులందరికీ ఓటరు హక్కు కల్పించే లక్ష్యంతో చేపట్టిన "ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (అర్హత తేదీ 01.07.2026)" కింద దరఖాస్తులు, అభ్యంతరాల సమర్పణ గడువును సెప్టెంబర్ 10, 2026 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం విజయ సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సవరించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 5 మరియు 6వ తేదీలలో (శని, ఆదివారాలు) జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు ప్రత్యేక ప్రచార దినాలను (రాజూవఎఖుశ్రీ ఝువిజూఖుఅస్త్రఅ ఖుఎం) నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

**ప్రత్యేక ప్రచార దినాల సేవలు (సెప్టెంబర్ 5, 6 తేదీలలో) కేంద్రాల్లో అందుబాటులో బీఎల్‌ఓలు**

అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లతో కలిసి ఉదయం నుండి అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఓటర్ల జాబితాలను పరిశీలించడం, పేర్ల నమోదు, సవరణలు, మార్పులు మరియు చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. దరఖాస్తుదారుల సందేహాలను నివృత్తి చేస్తూ సరైన మార్గదర్శకత్వం అందిస్తారని స్పష్టం చేశారు. ఈ రెండు రోజులలో ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓల ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల్లో దరఖాస్తుల విచారణ కూడా నిర్వహించబడుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో సవరణలు, కొత్త నమోదులు కోరే పౌరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు మరియు సంబంధిత సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# స్వర్ణలతకు ఘన వీడ్కోలు, సన్మానం





**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 3)**

ప్రజల ఆరోగ్య రక్షణలో ఆరోగ్య శాఖ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైనదని, అలాంటి ఆరోగ్యశాఖ నందు పిహెచ్ఎన్ గా కాకర్లముడి స్వర్ణలత తన సుదీర్ఘ 34 సంవత్సరాల సర్వీసులో ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారని, విధి నిర్వహణలో వారు చూపిన చొరవ సిబ్బందికి మార్గదర్శకమని చిన్నగంజాం, సంతరావురు ఆరోగ్య కేంద్రల వైద్యాధికారులు పి సాయి శ్రీ చరణ్, సిహెచ్ సిరి వెన్నల, కె కీర్తి సరోజ్, ఎం హేమ మాధురిలు కొనియాడారు. మండలంలోని చిన్నగంజాం ఆరోగ్య కేంద్రంలో కాకర్లముడి స్వర్ణలత ఉద్యోగ విరమణ సందర్భంగా సహోద్యోగులు ఆత్మీయ అభినందన, వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్లముడి స్వర్ణలతను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం వారి సేవలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగ వీడ్కోలు పలుకుతూ విశ్రాంతి జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు పి సాయి శ్రీ చరణ్, సిహెచ్ సిరి వెన్నల, కె కీర్తి సరోజ్, ఏ హేమ మాధురి, సిబ్బంది సిహెచ్‌ఓలు పి ఝాన్సీరాణి, బేబీ, సూపర్వైజర్స్ ఎం చిరంజీవి, జె ఉల్టా రాణి, ఫార్మసీ ఆఫీసర్ కె రామలక్ష్మి, స్టాఫ్ నర్సులు కట్టా ప్రసూన, రజిని, శాంతి, హెల్త్ అసిస్టెంట్ ఎన్ మురళి, 104 డిఇఓ పొదిలి రాఘవ, ల్యాబ్ టెక్నీషియన్, ఎమ్ఎల్హెచ్‌ఓలు, ఎఎన్ఎంలు, అశాలు పాల్గొన్నారు.

# మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు, రిటైర్డ్ పోలీసు సిబ్బంది, హోంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలా అండగా ఉంటుంది

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 3)**



ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలు, రిటైర్డ్ పోలీసు సిబ్బంది, హోంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ యుగంధర్ బాబుతో పాటు ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు గురువారం పోలీస్ కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందాల్సిన సంక్షేమ, రిటైర్మెంట్ ప్రయోజనాలు, ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై వివరాలు సేకరించారు. పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత డీపీఓ అధికారులకు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు గారు ఆదేశించారు. కారుణ్య నియామకాలు పొందని కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి, వారికి త్వరితగతిన కారుణ్య నియామకాలు పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఎన్ యుగంధర్ బాబు మాట్లాడుతూ పోలీసుశాఖలో అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సర్వీసులో లేకపోయినా ప్రతి ఒక్కరూ పోలీసు కుటుంబంలో భాగమేనని, వారి సంక్షేమానికి జిల్లా పోలీసులు ఎల్లవేళలా వారికి బాసటగా ఉంటారని భరోసా ఇచ్చారు. సుదీర్ఘకాలం ప్రజాసేవకు అంకితమై విధులు నిర్వర్తించి రిటైర్మెంట్ పొందిన పోలీసు సిబ్బందిని, వారి కుటుంబ సభ్యులను కలుసుకోవడం ఆనందంగా ఉందని, వారు అందించిన సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం తరుపున రావలసిన ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పోలీస్ కుటుంబ సభ్యులకు ఏ సమస్య వచ్చిన తనను నేరుగా కలవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామిరెడ్డి, విజయ కుమార్, డీపీఓ సూపరింటిండెంట్‌లు యాస్మిన్ భాను, వినుత, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.





# వాసవి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 3)**



మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ పాఠశాలలో నేడు ప్రీ శ్రీకృష్ణ జన్మాష్టమి (గోకులాష్టమి) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ కె రంగయ్య శ్రీకృష్ణుని ప్రతిమకు పూజ చేసి, పూలదండలతో అలంకరించారు. అనంతరం గోకులాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఏఓ రంజిత్ కుమార్ మాట్లాడుతూ కృష్ణాష్టమిని ఎందుకు జరుపుకుంటామో, దాని వెనుక ఉన్న ఆచారాలను సవివరంగా తెలియజేశారు.




ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

04.08.26 శుక్రవారం


# మాగుంట దగ్గర లబ్ధిపొంది

## ఇప్పుడు వైసీపీ నాయకులు ఆయన్నే విమర్శిస్తున్నారు

**మాగుంటను ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకొం**

**ఘాటుగా హెచ్చరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు**




**గడిచిన ఐదేళ్ళలో వైసీపీ నేతలు బూతులు తప్ప ఇంకేమీ మాట్లాడలేదు**

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 3)

మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట సుబ్బ రామిరెడ్డి గురించి జిల్లా ప్రజలందరికీ తెలుసు అని, వాళ్లు 35 సంవత్సరాలుగా ఒంగోలు ప్రజల తో అనుసంధానమై ఉన్నారని, మాగుంట వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం సందర్భంగా జరిగిన వేడు కలో మాట్లాడిన దాని మీద ప్రతివాడు మాట్లాడేవాడేనా, మాగుంట కుటుంబం జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఘాటుగా స్పందించారు. టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాటా ్లడుతూ గత ఎన్నికలలో మాగుంట దగ్గర ఆర్థికంగా లబ్ధి పొంది న వాళ్ళందరూ కూడా ఆయన గురించి మాట్లాడే వారేనా అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తికాకుండానే జగన్మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేసినట్లు ఎందుకు ప్రకటి ంచారో చెప్పాలన్నారు. పనులు పూర్తి కాకుండా ఎలా అంకితం చేస్తారని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాలు కాలంలో వైసీపీ నాయకులు, ప్రజాప్రతి నిధులు ఎంత మందిని బూతులు మాట్లాడారో అందరికీ తెలుసన్నారు. అసెంబ్లీ సాక్షిగానే ప్రస్తుత ముఖ్యమంత్రిని ఎన్ని మాట్లాడారో గుర్తు చేసుకోవాలన్నారు. అప్పుడు వీళ్లంతా నిద్రపోయారా అని ప్రశ్నించారు. ఒక్క మాట మాట్లాడే సరికి ఇప్పుడు ప్రతి ఒక్కళ్ళు మాగుంట గురించి మాట్లాడే వారేనా అని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మీరు మాట్లాడిన మాటలకు 11 సీట్లు ఇచ్చి ఇంటికి పంపించారని గుర్తు చేశారు. అయినా వీరికి సిగ్గు రాలేదన్నారు. ఇది మంచి సంస్కృతి కాదన్నారు. 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో మాగుంట ఎన్నడూ నోరు జారలేదని, పడిన బాధను అనుభవించి మాట్లాడే క్రమంలో పొరపాటు ఒక మాట తూలినందుకు ఇంతలా విమర్శించాల అని ప్రశ్నించారు. ▶4లో

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టంబర్ 3)

నియోజకవర్గంలోని గుడ్లూరు మండలం పరకొండపాడు పంచాయతీ వైసీపీకి కంచుకోట. అలాంటి చోట ఆ పార్టీకి షాక్ తగిలింది. పంచాయతీలోని కొండారెడ్డిపాలెం ఎస్సీ కాలనీ మొత్తం ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు జై కొట్టింది. ఎమ్మెల్యే నాగేశ్వరరావు పాలన,

# టీడీపీ కి జైకొట్టిన కొండారెడ్డిపాలెం





**తెలుగుదేశంలో చేరిన 70 కుటుంబాలు**

**ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో అట్టహాసంగా చేరికలు**

**ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యేకు నీరాజనం**

సరికొత్తగా చేపడుతున్న అభివృద్ధి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వారంతా తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం రాత్రి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సమక్షంలో సుమారు 70 కుటుంబాల వారు పసుపు కండువాలు కప్పుకున్నారు. పులి తిరుపాలు, మాజీ వార్డు మెంబర్లు పులి రాజీవ్ గాంధీ, సాధు చామంతిల సహా పులి కొత్త మాలకొండయ్య, సుబ్బయ్య, జయరావు, రామమోహన్, సుధాకర్, మన్మథరావు, మాధవ, వెంకటేశ్వర్లు, మహేంద్ర, నారాయణ, మాల్యాద్రి, గంధం మాలకొండయ్య, ధన్యాసి మాల్యాద్రి, గోపి, చిన్నబ్బాయి, మద్దులూరి తిరుపాలు, సాదు సింగయ్య, నాగయ్య, మల్లికార్జున, కంద్రా సుధాకర్, బ్రహ్మయ్య, ఇంకా పలు కుటుంబాల వారు స్వచ్ఛందంగా పసుపు కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ వైసిపి పాలనలో అభివృద్ధి అన్న మాటే తాము చూడలేదని, జగన్ ప్రభుత్వం కంటే ఎక్కువ సంక్షేమాన్ని చంద్రబాబు నాయుడు పేదలకు అందిస్తున్నారని అన్నారు. అలాగే ఎప్పుడూ లేనంతగా కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలు, ఇంటూరి నాగేశ్వరరావు చిత్తశుద్ధి, అభివృద్ధి పట్ల ఆయనకున్న తపన చూసి తామందరూ పార్టీలో చేరుతున్నామని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయితీలో టిడిపి జెండా ఎగరటం ఖాయమన్నారు.

4

# తీరప్రాంత పచ్చదనమే లక్ష్యం

**సూర్యలంకలో విస్తృతంగా మొక్కలు నాటిన నాగబాబు, కలెక్టర్, ఎమ్మెల్యే**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 3)

పర్యావరణ పరిరక్షణ, తీరప్రాంత పచ్చదనం పెంపే లక్ష్యంగా బాపట్ల మండలం సూర్యలంకలో అటవీశాఖ ఆధ్వర్యంలో గురువారం విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. నగరవనం సమీపంలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కార్పొరేషన్ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్‌కుమార్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు కలిసి మొక్కలు నాటారు. అనంతరం బోటులో తీరప్రాంతంలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. సూర్యలంక బీచ్ దిబ్బ సమీపంలో తీర కోతను నివారించడంతో పాటు పచ్చదనాన్ని పెంచేందుకు తాటి విత్తనాలు నాటారు. తీరం వెంబడి పలు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు, అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. తీర ప్రాంతాలను తుపానులు, బలమైన గాలులు, సముద్రపు కోత నుంచి కాపాడటంలో తాటి చెట్లు, అటవీ ప్రాంతాలు రక్షణ కవచంలా పనిచేస్తాయన్నారు. బాపట్ల నియోజకవర్గాన్ని పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ▶4లో

# కృష్ణమ్మకు జలహారతి



4

**పసుపు, కుంకుమ సమర్పణ**
**దశాబ్దాల కల సాకారం**
**కరవు నేలకు కృష్ణమ్మ జలధార**

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టంబర్ 3)

30 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేసి, కృష్ణమ్మ జలాలను విడుదల చేసిన చారిత్రాత్మక ఘట్టం అనంతరం గురువారం మార్కాపురం నియోజకవర్గ పోలింగ్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి, పెద్దారవీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జలహారతి ఇచ్చి, పసుపు, కుంకుమ సమర్పించి కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీ నాయకులు 'మాగుంట' జోలికి వస్తే ఖబర్దార్

**మాగుంటను విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదు**

**గత 35 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు తాగునీరు, విద్య, అన్నదానం చేస్తున్న దాతలు**

**మీడియా సమావేశంలో టిడిపి నేతలు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి జోలికి వస్తే సహించేది లేదని టిడిపి నాయకులు వైసిపి నేతలను హెచ్చరించారు. ఒక ప్రైవేటు హోటల్లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ 1991లో ఎన్నికల ముందు నుండి జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించడమే కాకుండా, జిల్లాలోని అన్ని ప్రాంతాలలో విద్యాసంస్థలు నిర్మించి గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు విద్యానందిస్తూ, అన్నదానాలతో నిత్యం ప్రజలు మన్ననలు అందుకుంటున్న మాగుంట కుటుంబాన్ని విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదని ధ్వజమెత్తారు. వైసిపి నాయకులు లాగా రాజకీయాలను అడ్డుపెట్టుకొని మాగుంట కుటుంబం సంపాదించలేదని, రాజకీయాలలోకి రాక ముందు నుండే మాగుంట కుటుంబాలకు వ్యాపారాలు ఉన్నాయని, సొంత నిధులతోనే దానాలు చేశారే తప్ప, ప్రభుత్వ నిధులతో మెహర్బానీ పొందలేదని అన్నారు.

జిల్లా పశ్చిమ ప్రాంతంలో అత్యధికంగా రెడ్డి సామాజిక వర్గం ప్రజలు ఉన్నారని, జగన్‌ను ఓట్లేసి గెలిపించిన ఆయా సామాజిక వర్గం ప్రజల కోసమైనా జగన్ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తారని మాగుంట ఆశించారని, అయితే రెడ్డి సామాజిక వర్గం ప్రజలనే జగన్ మోసం చేశారని పేర్కొన్నారు. 35 సంవత్సరాలుగా ఉన్న సమస్యకు చంద్రబాబు నాయుడు హయాంలో పరిష్కారం దొరకటంతో మాగుంట భావోద్వేగానికి గురయ్యారని, దీంతో పెద్దవాడైన పొరపాటుగా ఒక మాట దొర్లడంతో దానిని వైసీపీ నేతలు రాద్ధాంతం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. చంద్రగిరిలో టెలిఫోన్ బూత్ నడుపుకునే స్థాయి నుండి నేడు కోట్లను ఆర్జించే స్థాయికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎలా ఎదిగారో రాష్ట్ర ప్రజలందరికీ ఆ చరిత్ర తెలుసన్నారు. గత ఎన్నికలలో గుమ్మం వద్ద నిలబడ్డ టీజేఆర్ సుధాకర్ బాబు నేడు మాగుంటను నోటికి వచ్చినట్లు మాట్లాడటం దుర్మార్గమైన చర్య అన్నారు. చిరంజీవి చరిష్మాతో ఎమ్మెల్యేగా గెలిచిన అన్నా వెంకట రాంబాబు గత ఎన్నికలలో జిల్లాలో మాగుంట ఎలా గెలుస్తారో చూస్తానని శపథం చేసి భంగపడిన సంగతిని గుర్తు చేశారు. ఇటువంటి నాయకులంతా మాగుంటను నోటికి వచ్చినట్లు తిడుతూ ఉంటే చూస్తూ ఊరుకోమని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యామ్, కోలా ప్రభాకర్, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ మాలంపాటి వెంకటకృష్ణారావు, పసుపులేటి శ్రీనివాసరావు, పెళ్లూరు చిన వెంకటేశ్వర్లు (క్లాసిక్), పమిడి బద్రిరెడ్డి, బెల్లం సత్యం, దివి రమేష్, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, ఆళ్ల శ్రీనివాసరావు, ఆత్మకూర్ బ్రహ్మయ్య, అయినా బత్తిని కృష్ణ, చుండి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



## మాగుంట దగ్గర లబ్ధిపొంది ఇప్పుడు వైసీపీ నాయకులు ఆయనే విమర్శిస్తున్నారు

వైసీపీ వాళ్లు మాట్లాడిన మాటలను మేము విమర్శించడం మొదలు పెడితే దారుణంగా ఉంటుందని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు కాలంలో వైసిపి నాయకులు ఎన్ని బూతులు మాట్లాడారో ఒకసారి రికార్డులు తిరగవేయాలని కోరారు. ఎన్ని రకాలుగా కేసులు పెట్టారో, ఎన్ని రకాలుగా ప్రజలను హింసకు గురి చేశారో గుర్తు చేసుకోవాలన్నారు. వైసిపి వాళ్లంతా శుద్ధ పూసల్లా మాట్లాడటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో మాగుంట పశ్చిమ ప్రకాశానికి జరిగిన అన్యాయాన్ని ఆక్రోషంలో చెప్పారన్నారు. జగన్మోహన్‌రెడ్డి మా ప్రాంతాన్ని ఎందుకు మోసం చేశారో చెప్పాలని అన్నారు. నీళ్లు ఇవ్వకుండా నీళ్లు ఇచ్చామని, సొరంగాలు పూర్తి చేశామని అబద్ధం చెప్పింది మీరు కాదా అని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలకు వచ్చి చూస్తే ప్రజలు ఎలా బూతులు తిడుతున్నారో వైసీపీ వాళ్లకి అర్థం అవుతుందన్నారు. సోషల్ మీడియా మీ చేతిలో ఉందని ట్రోలింగ్ చేయగానే సరిపోతుందా అన్నారు. అనవసరంగా రాద్ధాంతం చేయవద్దని, మీ బండారమే బయటపడుతుందని హెచ్చరించారు.

## కృష్ణమ్మకు జలహారతి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణమ్మ జలాలు మన ప్రాంత రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఎకరం పచ్చగా మారాలని, ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూడ పూజలు పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఈ ప్రాంతంలోని రైతులంతా కూడా ఇప్పటి వరకు పడ్డ కష్టాలన్నీ మరిచిపోయి ఇప్పటి నుండి పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఈ ప్రాంతమంతా కూడా పచ్చదనంగా వర్ణినాయితంగా ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో ఇక నుండి ఏ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకున్నాడు అనే పదం వినపడదన్నారు. ఇక నుండి నారా చంద్రబాబు నాయుడు దయతో హార్టికల్చర్ హబ్‌గా కూడా సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, ఏపీ ఆర్‌డిసి డెవలప్మెంట్ మెంబర్ నక్క శ్రీను, పెద్దారవీడు చట్లమెట్ల సోసైటీ అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి, వెన్న బోడిరెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఆనెకాళ్ళ శ్రీనివాసరెడ్డి, దేవరాజుగట్టు ఎంపీటీసీ దండా వెంకటేశ్వరరెడ్డి, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ కి జైకొట్టిన కొండారెడ్డిపాలెం



ఎస్సీ కాలనీవాసులు మార్పును ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. వారికి పార్టీలో ఎల్లప్పుడూ సముచిత స్థానం ఉంటుందన్నారు. గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రూ.93 లక్షల విలువైన అభివృద్ధి, రూ.7.6 కోట్ల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలను పరకొండపాడు పంచాయతీలో నిర్వహించినట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. అలాగే రూ.22.19 లక్షల పంచాయతీ, మండల పరిషత్ నిధులతో 15 పనులు పూర్తి చేశామని, రూ.15 లక్షలతో సిసి రోడ్లు నిర్మించామని ఆయన చెప్పారు. ప్రతినెలా 280 మందికి సుమారు 11 లక్షల రూపాయల మొత్తాన్ని పెన్షన్ రూపంలో ఇస్తున్నట్లు తెలిపారు. రాబోయే రెండున్నర ఏళ్లలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. అంతకుముందు కొండారెడ్డిపాలెం గ్రామంలో రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమం ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ రాష్ట్రం, నియోజకవర్గంలో జరిగిన ప్రగతిని వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు నీరాజనం పట్టారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ మహిళా నాయకురాలు అల్లం సుమతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రావుల ఆదిశేషయ్య, స్థానిక నాయకులు చెరుకూరి లక్ష్మయ్య, తానికొండ వెంకటేష్, లక్ష్మయ్య, కందుకూరు పట్టణ ఎస్సీ సెల్ నాయకులు పులి నాగరాజు, మండలంలోని పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# తీరప్రాంత పచ్చదనమే లక్ష్యం

కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఏ. హరికుమార్, తహశీల్దార్ సలీమా, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ, విన్నకోట సురేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాలనారాయణ, అటవీశాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## మైదుకూరు మార్కెట్‌యార్డులో రూ.39 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
## రైతులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం
## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 3)

మైదుకూరు మార్కెట్‌యార్డులో రూ.39 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం క్యాటిల్ షెడ్, కాంపౌండ్ వాల్, వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్‌యార్డు చైర్మన్ ఏపీ రవీంద్ర ఆధ్వర్యంలో మైదుకూరు మార్కెట్‌యార్డు అద్భుతంగా పనిచేస్తోందని అన్నారు. రైతులకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రూ.39 లక్షలతో క్యాటిల్ షెడ్, కాంపౌండ్ వాల్, వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని, ఈ పనులు పూర్తయితే మార్కెట్‌యార్డుకు వచ్చే రైతులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, మార్కెట్‌యార్డు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు.

## మాదిగల రేకుల షెడ్డు కూల్చిన సుబ్బారెడ్డి కేసును ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ల్యాండ్ గ్రాబింగ్ కేసుగా మార్చాలి
### దర్శి డీఎస్పీని కలిసి అర్జీ ఇచ్చిన దళితనేత నీలం నాగేంద్రరావు

(షణ్ముఖ వెలుగు, దర్శి, సెప్టెంబర్ 3)



దర్శిలోని పొదిలి రోడ్డులో గల దొరబీడు నందు గర్నపూడి జాన్ కృపారావు రేకుల షెడ్డు కూల్చివేసిన సుబ్బారెడ్డి కేసును ల్యాండ్ గ్రాబింగ్ ఎస్సీ, ఎస్టీ యాక్ట్ గా మార్చాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం దర్శి డిఎస్ పి బాలమురళీకృష్ణను కలిసి మాట్లాడిన నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ మాదిగ కులస్తుడైన గర్లపూడి జాన్ కృపారావు రేకుల షెడ్డు లో బాడుగకు వెల్డింగ్ షాప్ పెట్టుకుని జీవిస్తున్న మున్నగంటి చిరంజీవి డిసెంబర్ 10వ తేదీ 24వ సంవత్సరంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 307/24 సాధారణ దీచీా సెక్షన్ల కింద మొక్కుబడిగా కేసు నమోదు చేశారన్నారు. గర్నెపూడి జాన్ కృపారావు కు చెందిన స్థలంలో రేకుల షెడ్డు ను మున్నగంటి చిరంజీవి అను అతను 2024 డిసెంబర్ 9 న మేరువ సుబ్బారెడ్డి తన అనుచరుడైన కురిచేడుకు చెందిన కే వెంకటేష్ మరొక 20 మందితో ఆటోలో వచ్చి సాయంత్రం లోపు ఈ రేకుల షెడ్డు ఖాళీ చేయాలని బాడుగకు ఉంటున్న చిరంజీవిపై దౌర్జన్యం చేశారన్నారు. చిరంజీవి వెంటనే షాపు ఓనర్ అయిన గర్నెపూడి జాన్ కృపారావు కి ఈ విషయం తెలియజేశాడు. సుబ్బారెడ్డి కి ఎటువంటి హక్కు లేదు ఆ స్థానం మందేనని భరోసా ఇచ్చాడు. షాపులో సామాను ఉండటంతో చిరంజీవి షాపులోనే పనుకున్నాడు. ఆరోజు రాత్రి మేరువా సుబ్బారెడ్డి వెంకటేష్ జీజదీ తో వచ్చి జీజదీ తో జాన్ కృపారావు కి చెందిన రేకుల షెడ్డును కూల్చి వేశారు. రేకుల షెడ్ ని పగలగొట్టి సామాన్లు చల్లా చదరు చేసి విరగగొట్టారు. వాళ్లతో పాటు వచ్చిన దుండగులు షాపులో సామాన్లు కూడా దొంగలించి తీసుకెళ్లారు. మాదిగ కులానికి చెందిన జాన్ కృపారావు స్థలంలోకి అక్రమంగా అర్ధరాత్రి ప్రవేశించి రేకుల షెడ్డును కూల్చివేసి షెడ్డులోని సామాన్లు దొంగతనంగా 20 మందితో కలిసి దోచుకెళ్లిన సుబ్బారెడ్డి మరియు వెంకటేష్ లపై డిసెంబర్ 11వ తేదీ 24వ సంవత్సరంలో క్రైమ్ నెంబర్ 307/24 దీచీా సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కేసును పక్కన పెట్టారు. 20 నెలలైనా కేసు ఇన్వెస్టిగేషన్ చేయలేదు. ఎస్సీ మాదిగ కులానికి చెందిన జాన్ కృపారావు స్థలంలోకి కుట్ర పూర్వకంగా అక్రమంగా ప్రవేశించి రేకుల షెడ్డు కూల్చివేసి సామాన్లు తీసుకువెళ్లి సుబ్బారెడ్డి ముఠాపై ల్యాండ్ గ్రాబింగ్ ఎస్సీ ఎస్టీ కేసుగా సెక్షన్ మార్చాలని నీలం నాగేంద్రరావు దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య కాకుమాను రవి, కరుణాకర్, శ్రీను, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# రత్తయ్యను పరామర్శించిన డాక్టర్ దివి శివరాం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 3)



కందుకూరు పట్టణం 26వ వార్డు మాజీ అధ్యక్షుడు అత్తంటి రత్తయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ఆయనను పరామర్శించారు. రత్తయ్య నివాసానికి వెళ్లిన డాక్టర్ దివి శివరాం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రత్తయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట రాళ్లపాడు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కాకుమని మాధవరావు, మాజీ ఎంపీపీ పొడపాటి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు సంగా రాము, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి ఐద్వా డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)

నిత్యవసర సరుకులన్ని చౌక ధరల దుకాణాల ద్వారా ప్రజలకు అందించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్. గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో స్థానిక గాంధీ నగర్ లో మహిళలు వినూత్నంగా పళ్ళాలు మోగించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. నిత్యం పెరుగుతున్న ధరలు పేద మధ్య తరగతి కుటుంబాలను సంక్షోభంలోకి నెట్టబడుతుందని వారి జీవనం అస్తవ్యస్త మవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పప్పులు, వంట నూనెలు, పంచదార, బియ్యం, కూరగాయలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందనంతగా పెరిగాయని వారు పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా వ్యయాలు పెరిగి, దాని ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై పడుతోందని తెలిపారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో ధరల పెరుగుదల ప్రజలపై మరింత భారాన్ని మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల ప్రభావం మహిళలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా పడుతోందని తెలిపారు. కుటుంబ ఖర్చులు పెరగడంతో మహిళలు కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆదాయానికి మించి ఖర్చులు పెరగడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, పప్పులు, వంట నూనెలు, పంచదార తదితర నిత్యావసర వస్తువులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ వ్యాపారం, కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధిక ధరలు అరికట్టాలని సెప్టెంబర్ 7న కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో మహిళలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఐద్వానగర అధ్యక్షురాలు బి గోవిందమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి రాజలక్ష్మి, కె రాజేశ్వరి, ఎస్‌డి అమీరున్నీస్సా, ప్రేమలత, వి కోమలి, సరోజిని, సిఐటియు నాయకులు యస్ డి హుస్సేన్, టి దాసు అయ్యప్పరెడ్డి, జాన్ బాషా, వెంకటేశ్వర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి
### జ్యోతి రమేష్‌బాబు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టంబర్ 3)

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ అలియాస్ పంది ప్రసాద్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ఏపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. గురువారం బంగ్లా రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం, వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన ఫొటోలను దహనం చేశారు. దేశ ప్రజలకు మార్గదర్శకుడైన అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని జ్యోతి రమేష్‌బాబు అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు సామాజిక వర్గాల మనోభావాలను దెబ్బతీస్తాయని, సంబంధిత వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ అద్దంకి అసెంబ్లీ కన్వీనర్ మందా జోసెఫ్, జై భీమ్ రావ్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి పులిపాటి హేబేలు, ఎంఈఎఫ్ జిల్లా కన్వీనర్ వంగెవరపు రమేష్, బీటీఏ రాష్ట్ర కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, గాలెంకి ఆనంద్‌బాబు, జ్యోతి డేవిడ్, బండారు చంటిబాబు, కురుగంటి హనుమంతరావు, మంచు హనుమంతరావు, బుజ్జిబాబు, వేము భరత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల అరెస్ట్ దుర్మార్గం

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేసేవరకు పోరాటం యుటిఎఫ్ నాయకుల హెచ్చరిక




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 3)
ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయాలని, విద్యాహక్కు చట్టం 23(1) సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడలోని విద్యాభవన్ వద్ద ఆందోళన చేపట్టిన యుటిఎఫ్ నాయకుల్ని అరెస్టు చేయడం దుర్మార్గమని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం బద్వేలులోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద విజయవాడలోని విద్యా భవన్ వద్ద ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న యుటిఎఫ్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నేతలు కె సుధాకర్, టి శివ ప్రసాద్, వీర దాసరి క్రిస్టఫర్ మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న యుటిఎఫ్ నేతలను, ఉపాధ్యాయులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో సమస్యలపై నిరసన తెలియజేసే హక్కు ప్రతి పౌరునికి ఉందనే విషయం పాలకులు గుర్తెరగాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా తీసుకొని 30 ఏళ్లు పైబడి సర్వీసు పూర్తిచేసిన ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ పరీక్ష పాస్ కావాలని, లేదా ఉద్యోగం వదులుకోవాలని నిబంధన విధించడం సరికాదన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించేందుకు విద్యాహక్కు చట్టం 2010 సెక్షన్ 23 (1) కి సవరణ చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్న పాలకవర్గాలు పట్టించుకోకపోవడం తగదన్నారు. 50 ఏళ్ల వయసు పైబడిన ఉపాధ్యాయులు ఒకవైపు పాఠశాలలో విద్యాబోధన చేస్తూ, మరోవైపు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ, వయసు రీత్య వచ్చిన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ ఈ వయసులో ఆన్లైన్ విధానం ద్వారా టెట్ పరీక్షను రాసి ఉత్తీర్ణత సాధించడం సాధ్యమేనా అని వారు ప్రశ్నించారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహించాలని, స్పెషల్ టెట్ విధానాన్ని ఆఫ్ లైన్ పద్ధతిలో నిర్వహించాలని, 40% మార్కులను ఉత్తీర్ణతగా పరిగణించాలని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు చేస్తున్న ఆందోళనను రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. ఒకవైపు ఉపాధ్యాయుల శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటిస్తూనే, మరోవైపు కూటమి ప్రభుత్వం టెట్ పేరుతో ఉపాధ్యాయుల మెడపై కత్తి పెట్టడం దారుణమన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే శాసనసభలో తీర్మానం చేసిందని, ఆ వైపుగా కూటమి ప్రభుత్వం అడుగులు వేయకపోవడం ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ చితశుద్ధిని తేటతెల్లం చేస్తున్నదని వారు పేర్కొన్నారు. విజయవాడలోని విద్యా భవన్ వద్ద చేపట్టిన ఆందోళనలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులతో సహా జిల్లాకు చెందిన 40 మందిని అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారన్నారు. ఉపాధ్యాయుల ఉద్యమాలను అక్రమ అరెస్టులతో అణిచివేయాలనుకోవడం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయించేందుకు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి విద్య హక్కు చట్టం 23 (1) కి చట్ట సవరణ చేయాలన్నారు. అప్పటివరకు స్పెషల్ టెట్ నిర్వహించాలని, అందులో 40% మార్కులను అర్హతగా పరిగణించాలని, ఆఫ్ లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు, గోపవరం మండలాల యుటిఎఫ్ నాయకులు ఎస్ మస్తాన్ వలి, ఎం రామచంద్రయ్య, బి ఓబన్న, వై రామయ్య, ఎ లాజరస్, ఎం గుర్రయ్య, కె శ్రీనివాసులు, డి కొండయ్య, ఎం శివ కుమార్, ఎన్ కొండయ్య, వెంకట సుబ్బయ్య, నరసింహనాయుడు, ఎం రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీడ్ ధరల పెంపును అడ్డుకోవాలి ఆక్వా రైతుల వినతి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)
ఆక్వా రైతులపై పెరుగుతున్న ఉత్పత్తి వ్యయ భారాన్ని తగ్గించడంతో పాటు ఫీడ్ ధరల ఏకపక్ష పెంపును అడ్డుకోవాలని కోరుతూ ఆక్వా రైతుల ప్రతినిధులు గురువారం కలెక్టరేట్ వద్ద ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. రొయ్యల సాగులో ఫీడ్, విద్యుత్, కార్మికులు, మందులు, చెరువుల నిర్వహణ తదితర ఖర్చులు నిరంతరం పెరుగుతున్నాయని రైతులు తెలిపారు. మరోవైపు రొయ్యల ధరల్లో తరచూ మార్పులు చోటుచేసుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫీడ్ ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం సెప్టెంబర్ 2న జరగాల్సి ఉండగా, సమావేశానికి ముందే సెప్టెంబర్ 1వ తేదీ సాయంత్రం కొన్ని ఫీడ్ కంపెనీలు డీలర్లకు ధరల పెంపుపై లేఖలు పంపాయని రైతు ప్రతినిధులు తెలిపారు. కొన్ని రకాల ఫీడ్ ధరలను కిలోకు రూ.9 నుంచి రూ.12 వరకు పెంచుతున్నట్లు ప్రకటించారని పేర్కొన్నారు. ఇప్పటికే గత రెండు నెలల్లో వనామి ఫీడ్ ధర కిలోకు రూ.21, టైగర్ ఫీడ్ ధర కిలోకు రూ.28 వరకు పెరిగిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో మరోసారి ధరలు పెంచడం వల్ల రైతులపై మరింత ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 2న జరిగిన ఫీడ్ ధరల పర్యవేక్షణ సమావేశంలో రైతు ప్రతినిధులు ఫీడ్ కంపెనీల ప్రతినిధులతో చర్చించి, కమిటీ సమావేశానికి ముందే డీలర్లకు పంపిన ధరల పెంపు లేఖలను వెనక్కి తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అయితే, ఆ లేఖలను వెనక్కి తీసుకునేందుకు కంపెనీల ప్రతినిధులు నిరాకరించారని పేర్కొన్నారు.ఆక్వా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఫీడ్ ధరలపై సమర్థవంతమైన పర్యవేక్షణ, రొయ్యల ధరలకు స్థిరత్వం, జి.ఓ. నెం.57 ప్రకారం విద్యుత్ సబ్సిడీని పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు చీజజూ ద్వారా రైతుల నుంచి నేరుగా రొయ్యల కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# బీరు సీసాతో క్లీనర్‌పై హత్యాయత్నం

## పథకం ప్రకారమే దాడి చేసిన నిందితుడు అరెస్ట్

## మర్రిపూడి అడ్డరోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్న ఎస్ఐ రాజేష్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 3)
మండలంలోని కాటూరివారిపాలెం గ్రామ నివాసి, లారీ క్లీనర్‌పై హత్యాయత్నం జరిగిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. బాధితుని తండ్రి ఫిర్యాదు మేరకు స్పందించిన పోలీసులు, నిందితుడిని వేగంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పొదిలి మండలం కాటూరివారిపాలెంకు చెందిన సోము ప్రసాద్ కాటూరి శ్రీను లారీ వద్ద క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. ఇదే ప్రాంతం నవాబ్ మిట్టకు చెందిన షేక్ మీరావలి అనే వ్యక్తి ప్రసాద్‌పై కక్ష పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల ఒకటో తేదీన సాయంత్రం పొదిలి టౌన్‌లో పథకం ప్రకారం సోము ప్రసాద్‌ను హతమార్చేందుకు మీరావలి యత్నించాడు. ముందుగా ఒక బీరు సీసాను పగులకొట్టి, ఆ పదునైన సీసా ముక్కతో ప్రసాద్ పొట్ట పై విచక్షణారహితంగా పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడి తండ్రి సోము వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొదిలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గురువారం మధ్యాహ్నం సమయంలో పొదిలి పట్టణంలోని మర్రిపూడి అడ్డరోడ్డు వద్ద నిందితుడు షేక్ మీరావలి సంచరిస్తున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ తన సిబ్బందితో కలిసి అక్కడకు చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# హెచ్ఐవీ పై అవగాహన తప్పనిసరి



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 3)
ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య ప్రమాద అంచనాను తెలుసుకోవాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ సూచించారు. గురువారం అద్దంకిలోని ఎన్టీఆర్ డిగ్రీ, విశ్వభారతి, రాయల్, హర్షిణి జూనియర్ కళాశాలల్లో ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, దిశ, హెల్ప్ సంస్థల ఆధ్వర్యంలో హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ రిస్క్ అసెస్మెంట్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేస్తే హెచ్ఐవీ పరీక్ష అవసరమా లేదా తెలుసుకోవచ్చన్నారు. హెచ్ఐవీని తొలిదశలో గుర్తిస్తే చికిత్సతో ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలు ఉచితంగా లభిస్తాయని, బాధితుల పట్ల వివక్ష చూపకూడదని, వారి వివరాలను గోప్యంగా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అసురక్షిత లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని, సందేహాల నివృత్తికి 1097 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు, కళాశాల సిబ్బందితో రిస్క్ అసెస్మెంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేయించారు. కార్యక్రమంలో హెల్ప్ ఔట్రీచ్ వర్కర్లు దుర్గా భవాని, మల్లేశ్వరి, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ కేసు పై స్పందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 3)
కిడ్నాప్ కేసు పై ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్పందించారు. గురువారం ఆయన మీడియా తో మాట్లాడుతూ తన పై కిడ్నాప్ ఆరోపణలు చేయడం వైసిపి ఆడిన నాటకమేనన్నారు. వైసీపీ నాయకులు పనిగట్టుకుని మరి బురదజల్లే ప్రయత్నం చేశారన్నారు. తన పై కిడ్నాప్ కేసు పెట్టారన్న విషయం సామాజిక మాధ్యమాల ద్వారానే తెలిసిందన్నారు. తాను హైదరాబాదులో ఉంటే బెంగళూరులో ఎలా కిడ్నాప్ చేస్తానని ప్రశ్నించారు. డాక్టర్ రవి ప్రకాష్ ను పోలీసుల అరెస్టు చేస్తే తాను ఎలా కిడ్నాప్ చేశానని ప్రశ్నించారు. ఆయన ఆత్మను ఏమైనా కిడ్నాప్ చేశాను అనుకున్నారేమో అని ఎద్దేవా చేశారు. కిడ్నాప్ చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు. ఒక బాధ్యతగల శాసనసభ్యునిగా చట్టాన్ని గౌరవిస్తానన్నారు. కిడ్నాప్ వ్యవహారమంతా వైసిపి కల్పితమే అని తేల్చి చెప్పారు. డాక్టర్ రవి ప్రకాష్‌కు మాకు స్థల విషయంలో వివాదం ఉన్న మాట వాస్తవమేనని చెప్పారు. 2021లో రవి ప్రకాష్ మాకు ఆ స్థలాన్ని అమ్మేశాడన్నారు. కానీ దుర్బుద్ధితో రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయమని కోర్టును ఆశ్రయించాడన్నారు. కింది కోర్టులో తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. మళ్లీ పైకోర్టుకు అప్పీల్ చేయడంతో కోర్టులో వివాదం నడుస్తుందన్నారు. కోర్టు వివాదంలో ఉండంగా తాను బాధ్యత గల పౌరునిగా చట్టాన్ని గౌరవిస్తానే కానీ చట్టాన్ని అతిక్రమించనని చెప్పారు. గత నెలలో ఉప్పుగుంట పల్లెలో మా మేనేజర్ గా ఉన్న మురళీకృష్ణ పై దాడి చేయడం పై పోలీసులు అరెస్టు చేయకపోతే తాను కిడ్నాప్ చేశాను అనడం దారుణమన్నారు. కిడ్నాప్ వ్యవహారమంతా వైసిపి ఆడిన నాటకమే కానీ మరొకటి లేదన్నారు. ఈ విషయం ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలే వారికి తగిన విధంగా గుణపాఠం చెబుతారన్నారు.



## అసాంఘిక కార్యకలాపాల పై ప్రకాశం జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

### పేకాట స్థావరం పై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి ఆరుగురిని అదుపులోకి తీసుకుని రూ.1,01,070 నగదు, 6 సెల్‌ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)
ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక



కార్యకలాపాలపై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాయుడుపాలెం గ్రామ రైల్వే ట్రాక్ పక్కన శివారులో పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో బి వినోద్ బాబు, ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.1,01,070 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 1 మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారి పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు నిమిత్తం టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ 9121102113, పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

## గణేష్ ఉత్సవాలకు అన్‌లైన్ అనుమతులు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 3)
వినాయక చవితి మండపాల ఏర్పాటు, నిమజ్జన ఊరేగింపుల అనుమతుల ప్రక్రియనుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ పూర్తిగా సులభతరం చేసిందని మండల ఎస్ఐ రమేష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిర్వాహకులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా గణేష్ ఉత్సవ్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఆన్‌లైన్ సింగిల్ విండో అనుమతి పొందవచ్చని అన్నారు. ఈ సింగిల్ విండో విధానం ద్వారా పోలీస్, అగ్నిమాపక (ఫైర్), మున్సిపల్, పంచాయతీ, విద్యుత్, రెవెన్యూ శాఖల అనుమతులన్నీ ఒకే చోట లభిస్తాయిని తెలిపారు. ప్రజలు సురక్షితంగా, ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)
జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజాబాబుని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు కలిసి ఒంగోలు కార్పొరేషన్‌లో 150సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులు, కార్యక్రమాల పై సమావేశం నిర్వహించి పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి వెంకట కృష్ణయ్య, ఎంఈ యేసయ్య ఉన్నారు.

## నూతన వధువుకు శుభాకాంక్షలు తెలిపిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ తూమాటి



(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, సెప్టెంబర్ 3)
మండలంలోని శామీరపాలెం గ్రామానికి చెందిన గంగాడి వెంకట్రావు-గంగభవాని దంపతుల కుమార్తె వీరనందిని వివాహ సందర్భంగా నూతన వధువును శాసనమండలి డిప్యూటీ చైర్మన్ తూమాటి మాధవరావు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధువుకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

# జీతాలు పెంచేంత వరకు ఐక్య పోరాటం

## పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్ల జీతాలు పెంచేంత వరకు ఐక్యంగా పోరాడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.వి. కొండారెడ్డి పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష, ధర్నా రెండో రోజు శుక్రవారం నాడూ కొనసాగింది. 36 గంటల పాటు నిర్వహిస్తున్న ఈ ఆందోళనకు ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కొండారెడ్డి మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లకు రూ.6 వేలు, పంచాయతీ కార్మికులకు రూ.9 వేల నుంచి రూ.11 వేల వరకు మాత్రమే వేతనాలు చెల్లిస్తూ ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. కనీస వేతనం కంటే తక్కువ వేతనాలు చెల్లించకూడదనే నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘిస్తోందన్నారు. నెలకు రూ.6 వేలతో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఒక్క రోజు జీవించగలరా అని ప్రశ్నించారు. పంచాయతీ పారిశుధ్య కార్మికుల్లో 90 శాతం మంది నిరుపేద దళితులు పనిచేస్తున్నారని, నెలల తరబడి జీతాలు చెల్లించకుండా వారి కుటుంబాలను ఆకలి కేకల్లోకి నెట్టడమేనా దళితుల ఉద్ధరణ అని ప్రశ్నించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు ఉన్న వేతన బకాయిలను యుద్ధ ప్రాతిపదికన చెల్లించి కుటుంబాలను ఆకలి బాధల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. కురిచేడు, బి నిడమనూరులో 13 నెలలు, కల్లూరులో 24 నెలలుగా వేతనాలు చెల్లించకపోతే కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. రోజుకు రూ.200 నుంచి రూ.300 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ అన్‌స్కిల్డ్, డైలీ లేబర్‌కు నిర్ణయించిన రూ.708 కనీస వేతనం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ నిర్ణయించిన కనీస వేతనాలను అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు అమలు చేయాలని కోరారు. గ్రీన్ అంబాసిడర్లకు జి.ఓ ఎంఎస్ నెం.75 ప్రకారం హెల్త్ అలవెన్స్ రూ.4 వేలతో కలిపి రూ.10 వేల వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి కార్మిక యూనియన్ ప్రతినిధులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి పిఎఫ్, వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవ్స్, యూనిఫాం, కాస్మోటిక్స్ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. విధుల్లో ప్రమాదాలకు గురైన కార్మికుల వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ప్రమాద బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా పంచాయతీ అధికారితో మాట్లాడి తమ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమం లో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్, సిఐటియు జిల్లా కార్యదర్శి పి. కల్పన, జిల్లా ఉపాధ్యక్షులు టి. రాము, జిల్లా నాయకులు జివిబి కుమార్, జి బసవపున్నయ్య, ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ ఎన్ ఏలిషా, ఎ ఇశ్రాయేలు, తిరిపాల్, సునీత, లక్ష్మయ్య, కె శివాజీ, బాలకోటయ్య, ఎం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సౌకర్యాలతో ప్రొద్దుటూరు ఎస్‌డీపీఓ కార్యాలయం పునరుద్ధరణ

## కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్







(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, సెప్టంబర్ 3)

పోలీస్ అధికారులు, సిబ్బందికి మెరుగైన పని వాతావరణంతో పాటు, వివిధ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఆధునిక సదుపాయాలతో పునరుద్ధరించిన ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ గురువారం ప్రారంభించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె ప్రకాష్ బాబు, ప్రొద్దుటూరు ఏఎస్పీ యు విబుకృష్ణతో పాటు ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ శాఖలో మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఎస్‌డీపీఓ కార్యాలయాన్ని ఆధునిక సౌకర్యాలతో పునరుద్ధరించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అనువైన వాతావరణం కల్పించడంతో పాటు, పోలీస్ సేవల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం అందించడమే ఈ పునరుద్ధరణ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

**దాతల సహకారం అభినందనీయం :**

కార్యాలయ పునరుద్ధరణ పనులకు ప్రొద్దుటూరులోని స్వరూప్ ఐ హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ వైవి స్వరూప్ కుమార్‌రెడ్డి ప్రధానంగా ఆర్థిక సహకారం అందించారు. పోలీస్‌శాఖ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆయన అందించిన సహకారాన్ని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా కార్యాలయ పునరుద్ధరణకు వి జయచంద్రరెడ్డి, డాక్టర్ కెవిఆర్ ప్రదీప్‌రెడ్డి, డాక్టర్ ఎన్ నాగార్జున యాదవ్, దండపాణి శ్రీనివాసకుమార్, నాగూర్ బాషా, ఎస్ నాగిరెడ్డి, చెన్న శ్రీనివాసులు, కె గంగిరెడ్డి, పి మహేశ్వర్‌రెడ్డి, పి రాజేష్‌రెడ్డి, ఎం శంకర్‌రెడ్డి, తదితరులు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రజలు, ప్రముఖులు, దాతలు, శ్రేయోభిలాషులు అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని అన్నారు. సమాజంలోని వివిధ వర్గాల సహకారంతో పోలీసులకు మెరుగైన పని పరిస్థితులు కల్పించడంతో పాటు, ప్రజలకు మరింత సమర్థవంతమైన, నాణ్యమైన పోలీస్ సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రధాన దాత డాక్టర్ వైవి స్వరూప్ కుమార్‌రెడ్డి అందించిన సహకారాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ, కార్యాలయ పునరుద్ధరణకు సహకరించిన ఇతర దాతలు, శ్రేయోభిలాషులందరికీ పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**ఏఎస్పీ చొరవతో కార్యాలయానికి ఆధునిక రూపం :**

ప్రొద్దుటూరు ఏఎస్పీ యు విబుకృష్ణ చొరవతో కార్యాలయ పునరుద్ధరణ పనులు చేపట్టారు. దాతలు, పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యాలయ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి ఆధునిక రూపాన్ని కల్పించారు. ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఇటువంటి ప్రజా భాగస్వామ్యం ఎంతో దోహదపడుతుందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కార్యాలయ పునరుద్ధరణకు సహకరించిన ప్రధాన దాత డాక్టర్ వైవి స్వరూప్ కుమార్‌రెడ్డితో పాటు, ఇతర దాతలు, శ్రేయోభిలాషులకు పోలీస్‌శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వెలిగొండ జలాల విడుదల వైసీపీ నేతలకు మింగుడు పడటంలేదు

## ఎంపీ మాగుంట పై వైకాపా నేతల అనుచిత వ్యాఖ్యలను ఖండించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 3)

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిపై వైకాపా నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను, విమర్శలను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా నేతల రాజకీయ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 31న వెలుగొండ జలాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పశ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధి పై, ఈ ప్రాంత ప్రజల పై ఉన్న తీవ్రమైన ప్రేమ, భావోద్వేగంతో మాట్లాడుతూ గత వైకాపా పాలనలో వెలుగొండ ప్రాజెక్టుకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేసుకుంటూ వైఎస్ జగన్‌రెడ్డి వైఖరి పై విమర్శలు చేశారు. అయితే ఆ సమయంలో భావోద్వేగపూరితంగా జరిగిన అంశాన్ని వైకాపా నాయకులు పెద్ద భూతద్దంలో పెట్టి చూపిస్తూ మాగుంట శ్రీనివాసులు రెడ్డి వంటి సీనియర్ నాయకుడి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, విమర్శలకు దిగడం సరికాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారమే వెలుగొండ జలాలను విడుదల చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల కళ్ళల్లో ఆనందం నింపారని, జలాల విడుదల వల్ల పశ్చిమ ప్రకాశ ప్రాంతమంతా ప్రకాశిస్తుంటే వైకాపా నేతలకు మింగుడు పడటం లేదని అశోక్‌రెడ్డి అన్నారు. ఆ ఓర్వలేనితనంతోనే ఎంపీ మాగుంట పై లేనిపోని విమర్శలు చేస్తున్నారని, మాగుంట శ్రీనివాసులురెడ్డి దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన వారని, వారి కుటుంబం పశ్చిమ ప్రకాశంతో పాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిందని గుర్తుచేశారు. అలాంటి మచ్చలేని కుటుంబం పై వైకాపా నేతలు తమ అక్కసు వెళ్లగక్కడం సరికాదన్నారు. ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు నీరు అందించిన అంశం నుంచి ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటువంటి 'టాపిక్ డైవర్షన్' రాజకీయాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. వైకాపా నాయకులది నీచ సంస్కృతి అని, గత ఐదేళ్ల పాలనలో వారు చేసిన అరాచకాలు, అసభ్యకర వ్యాఖ్యలు, బూతు పురాణాల చరిత్రను రాష్ట్ర ప్రజలు ఎవరూ మర్చిపోలేదని, ఇతరులను విమర్శించే ముందు తమ గత చరిత్రను ఒకసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. ఇకనైనా వైకాపా నేతలు తమ వైఖరిని మార్చుకుని హుందా రాజకీయాలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గుంటక కొండయ్య యాదవ్, దప్పిలి కాశిరెడ్డి, ఎడమకల్లు సొసైటీ బ్యాంక్ చైర్మన్ బిజ్జం రవీంద్రా రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్లు లోక్కు రమేష్, మండ్ల శ్రీను, మాజీ రజఢ్పీటీసీ బత్తిని వెంకటేశ్వర్లు, బిజ్జం వెంకటరామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మట్టా రమేష్, వెంకటేశ్వర్లు, సూరా బాలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉలవపాడు శ్రీ సాయి హై స్కూల్‌లో కృష్ణ తత్వాన్ని చాటిన జన్మాష్టమి సంబరాలు








(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 3)

మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి హై స్కూల్లో గురువారంలో జన్మాష్టమి వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను అందంగా అలంకరించి, విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని ఆదర్శాలను ప్రతి విద్యార్థి జీవితంలో ఆచరించాలని, నిజాయితీ, క్రమశిక్షణ, ధర్మబద్ధత వంటి విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కెవి శేషమ్మ, ప్రిన్సిపాల్ ఎల్ మోనికా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన చాకిచర్ల విద్యార్థులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 3)

మండలంలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు యం వి నారాయణ తెలిపారు. ఇటీవల గుడ్లూరు మండలం చేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా సబ్ జూనియర్, జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపిక పోటీలలో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. బాలుర సబ్ జూనియర్ జట్టుకు పదో తరగతి విద్యార్థి సూరగాని మురళి, తొమ్మిదో తరగతి విద్యార్థులు పి ప్రణీత్, జి ఆకాష్ ఎంపికయ్యారు. బాలికల సబ్ జూనియర్ జట్టుకు పదో తరగతి విద్యార్థినులు ఏ కీర్తిక, ఆర్ గీతిక, బి శ్రావ్య ఎంపిక కాగా, జూనియర్ బాలికల జట్టుకు తొమ్మిదో తరగతి విద్యార్థిని బి జోష్న ఎంపికైంది. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 4వ తేదీ నుంచి ప్రారంభమయ్యే కోచింగ్ క్యాంపులో పాల్గొంటారు. బాలుర కోచింగ్ క్యాంపు మార్కాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బాలికల కోచింగ్ క్యాంపు కంచర్లవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతుంది. అనంతరం సెప్టెంబర్ 11 నుంచి 13వ తేదీ వరకు మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే ఉమ్మడి జిల్లాల రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రావి సుధాకర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కె. నారాయణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ముసాయిదా జాబితా పై గ్రామసభ





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 3)

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ముసాయిదా జాబితా అభ్యంతరాల పై క్షేత్రస్థాయి విచారణలో భాగంగా మండలంలోని పెదగంజాం, చిన్నగంజాం, మోటుపల్లి గ్రామాల్లో గ్రామ ప్రత్యేక అధికారుల అధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ప్రత్యేక అధికారులైన మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు, ఎంపిడిఓ కె ధనలక్ష్మి, పూర్ణచంద్రరావు అధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఎస్సీ, ఎస్టీ, బిసి ఓటర్లు జాబితాను ప్రచరించారు. అనంతరం అభ్యంతరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు, ఎంపిడిఓ కె ధనలక్ష్మి, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి పతకాలతో తిరిగి రావాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

శ్రీనగర్ లో ఈనెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరగనున్న 29వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ సెపక్ తక్రా పోటీలలో మన రాష్ట్ర క్రీడాకారులు పతకాలతో తిరిగి రావాలని రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి జి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం ఒంగోలు రైల్వే స్టేషన్ లో సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆయన స్పోర్ట్స్ కిట్లును అందజేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రసంగించారు పథకాలు సాధించే క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వం మూడు శాతాన్ని స్పోర్ట్స్ కోట కల్పిస్తుందని తద్వారా ఉన్నత స్థాయి విద్యలో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు మెండుగా లభిస్తున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారులు మధు, శిక్షకులు బి శ్రీనివాసులు, విశాఖపట్నం జిల్లా కార్యదర్శి విజయ్ సీనియర్ క్రీడాకారులు నితిన్ కుమార్, గురు శంకర్, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన అన్న క్యాంటీన్ శిక్షణ అధికారి సౌజన్య





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, సెప్టెంబర్ 3)

చీమకుర్తిలోని అన్నా క్యాంటీన్‌ను బుధవారం జిల్లా డిఆర్‌పి, అన్న క్యాంటీన్ శిక్షణ అధికారి సౌజన్య సందర్శించారు. క్యాంటీన్ లో పరిశుభ్రత, ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత వంటి వాటిని పర్యవేక్షించారు. క్యాంటీన్ నందు ఆహారాన్ని రుచి చూసి ప్రజలతో మాట్లాడి ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ నిర్వహణ తీరు గురించి వారి అభిప్రాయం పై ఆరా తీశారు. వంటగది తో పాటు సిబ్బంది కూడా పరిశుభ్రంగా ఉండాలని సౌజన్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఆమె కమిషనర్ రామకృష్ణను కలిసి అన్న క్యాంటీన్ ను మరింతగా మెరుగుపరిచే విషయమై చర్చించారు. ఈ కార్యక్రమంలో హెచ్ కె ఎం చారిటబుల్ ఫౌండేషన్ డిస్ట్రిబ్యూషన్ సూపర్వైజర్ శ్రీను, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.3 కోట్లతో నిర్మించిన తారు రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

పేర్నమిట్ట నుంచి పెదకొత్తపల్లి వరకు నూతనంగా రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల నాణ్యత, ప్రజలకు అందుతున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), తదితరులు పాల్గొన్నారు.

# అనీల్ కుమార్ ఇకనైనా నోరు అదుపులో పెట్టుకో

### వేమిరెడ్డి లాంటి ప్రజా సేవకుడు పై అవాకులు, చవాకులు పేలితే ప్రజలు చూస్తూ ఊరుకోరు

### కందుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున తీవ్ర ఖండన





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్3)

పవన్ కల్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు అనుసరించి కూటమి పొత్తు ధర్మాన్ని అనుసరించి ఇటీవల అనీల్ కుమార్ ప్రజా బంధువు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీద అవాకులు చవాకులు పేలడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేవళ్ళ భాస్కర్‌రావు, కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొణిదెన శ్రీనివాసులు మూలగిరి శ్రీనివాస్ తదితరులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ "చింత చచ్చిన పులుపు చావదు" అన్న చందంగా అనీల్ కుమార్ తన సహజ శైలిలో భాగంగా ప్రజా సేవకులైన విపిఆర్ మీద నోరు పారేసుకుంటున్నారు. నీలాంటి మాటలు నెల్లూరు జిల్లా వాసులు గాని, రాష్ట్ర ప్రజలు గాని పెద్దగా ప్రామాణికంగా తీసుకోరు. కేవలం వైకాపా అధినేత జగన్‌రెడ్డి ప్రాభవం కోసమో, రప్పా, రప్పా బ్యాచ్ ఉబలాటం కోసమో, నీవు పడే తాపత్రయం అంతా ఇంతా కాదు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకో, లేకుంటే నీ గత అక్రమాలు ప్రజలకు మరోసారి గుర్తు చేస్తాం అని భాస్కర్‌రావు అన్నారు. కొణిదెన శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన శాఖను కించపరుస్తూ నోటి శాఖ మంత్రిగా ప్రసిద్ధి చెందిన అనీల్ కుమార్ తన వ్యాపారాల ద్వారా దినదినాభివృద్ధి చెందిన వేమిరెడ్డి లాంటి మంచి వ్యక్తి పై నోరు పారేసుకుంటే ఆయన చేసిన సేవా ఫలమే నిన్ను కమ్మేస్తుంది. జగన్ రెడ్డి నీకు ఏదైనా పదవి ఇస్తారని ఈ మధ్య ప్రెస్ మీట్ పెడుతున్నావేమో, నీకు ఆ చాన్స్ కూడా పోయింది. నెల్లూరు పార్లమెంటు పరిధిలో బుర్రా మధుసూదన్ యాదవ్‌కి కందుకూరు కేటాయించారు. మీ సామాజికవర్గం అధికంగా ఉన్న పల్నాడు పంపించినా వారు విజ్ఞులు కాబట్టి నీ నోటి దురుసుతనాన్ని ఛీత్కరించారు. సొంత జిల్లాలో చాన్స్ లేదు. నోరు మంచిదైతే ఊరు మంచి దవుతుంది అని శ్రీనివాసులు పేర్కొన్నారు. జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గతంలో మైనింగ్ చేసింది వాస్తవమే. కానీ 2024 తర్వాత మైనింగ్ వ్యాపారాలు నేను చేయడం లేదు అని విపిఆర్ స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పిన సంగతి ప్రజలకు తెలియదు అని అనుకున్నావా అనీల్ కుమార్. సాక్షాత్తూ అయ్యప్ప మాల ధరించి నాటి అసెంబ్లీలో చేసిన ఆర్భాటాలు ఇప్పుడు కూడా చెల్లుతుందా. అర పర్సెంట్ వెటకారానికి ప్రజలు ఛీత్కరించింది మరిచితివా? పాత డాక్యుమెంట్ లతో గోబెల్స్ ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారా? ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే వేమిరెడ్డి పై బురదజల్లే ప్రయత్నం చేస్తే కర్మ ఎవరినీ వదలదు. ఆ మలినం నిన్నే అంటుకుంటుంది అని శ్రీనివాస్ తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు ఆర్థిక చేయూత మానవత్వాన్ని చాటుకున్న మండల జనసేనపార్టీ అధ్యక్షుడు వెలుగుకాశీరావు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 3)

నేటి ప్రపంచంలో ఎలాంటి ఉపాధి సదుపాయాలు లేక కడు పేదరికంతో నిత్యం ఆర్థిక ఇబ్బందులతో సతమమవుతున్న తరుణంలో "గోరుచుట్టు పై రోగులు పోటు" అన్నచందంగా ఇలాంటి పేదవారు ప్రతిరోజు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితులలో ఉన్న ఇలాంటి కుటుంబాలలో ఎవరో ఒకరు దీర్ఘకాలిక వ్యాదులతో బాధపడుతూ ఇంటి యజమానులనో లేక వారసులనో మెరుగైన వైద్యం చూపించుకునే ఆర్థిక స్తోమత లేక పోగొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదే తరహాలో ఎన్నో ఉడుదుడుకులను అనగా ఆర్థికంగా, మానసికంగా, ఎన్నో అవాకులు, చవాకులను అది గమించి ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, విద్యలో ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తియే ఒక యువ ధృవతారగా ప్రజ్వరిల్లి యువశక్తిగా మారి తన స్వగ్రామంలో పేదరికంతో సతమతమవుతున్న కొన్ని కుటుంబాల వారికి ఉపాధి కలిగించడం, ఆరోగ్య రీత్యా చితికిపోయిన కొన్ని కుటుంబాలకు తనకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేస్తూ జనసేన పార్టీ మండల అధ్యక్షులుగా ఎదిగి తన మానవత్వాన్ని చాటుకున్న వ్యక్తియే వెలుగు కాశీరావు ఎన్ఆర్ఐ ఈయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌ల పుట్టిన రోజు సందర్భంగా కాశీరావు ఆధ్వర్యంలో తర్లుపాడులోని జన సైనికులు స్థానిక నాయుడుపల్లి బీసీ కాలనీలో నివసిస్తున్న కుందురు నారాయణ అనారోగ్యంతో మరణించడం జరిగింది. దీంతో ఆయన కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే స్థానిక రైల్వే గేట్స్ దగ్గర ఉన్న రజక కులానికి చెందిన పొదిలి లక్ష్మయ్య కుమార్తె సమాంజలి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఇదే క్రమంలో ఎస్సీ పాలెంలో నివసిస్తున్న ఆదాం కుటుంబానికి చెందిన గుడిసె గాలి వానకు లేచిపోవడంతో వారికి సొంత ఖర్చులతో రేకులతో నివాస గృహం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా ముస్లిం కుటుంబానికి చెందిన అంగవైకల్యం కలిగిన మహిళకు ఒక బడ్డీ కొట్టను సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్సి హాస్టల్లోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సుమారు రూ.25 వేలు వెచ్చించి 35 స్టడీ చైర్స్‌ను వార్డెన్ కందుల వెంకటరెడ్డికి అందజేయడం జరిగింది. ఇలా గ్రామంలో పండుగల సమయంలో ఆనంద వాతావరణంలో మహిళలకు, పురుషులకు ఉత్సాహాన్ని కలిగించేందుకు ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ విధంగా మంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో స్థిరపడినప్పటికీ ఉన్న ఊరు కన్నతల్లితో సమానం అనుకొని సమాజానికి ఉపయోగపడే మంచి మంచి పనులు చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటూ అందరివాడిగా మంచి యువ నాయకుడిగా పేరు సంపాదించుకుంటున్నాడు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ సిద్ధం కృష్ణవేణి, సునీత, నాయకులు వెన్నా రాజారాంరెడ్డి, గంజరపల్లి మహేష్, గుంటూ మోష, అంబటి శ్రీను, గాలి మిమిలిరెడ్డి, టిడిపి నాయకులు పి జాన్ బనియన్, ఎస్ కే భాష, కాలనీ యువకులు, మహిళలు పాల్గొన్నారు.





## బ్రహ్మంగారి మఠంలో ఈశ్వరీదేవి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

### రూ.3 కోట్లతో నూతన ఆలయ నిర్మాణం గుడి తొలగింపు పనులు ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, బ్రహ్మంగారి మఠం, సెప్టంబర్ 3)

ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మనుమరాలు అయిన శ్రీమాత ఈశ్వరీదేవి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సుమారు రూ.3 కోట్ల వ్యయంతో ఈ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా పునర్నిర్మించనున్నారు. ఇందులో భాగంగా గురువారం నుంచి పాత ఆలయాన్ని తొలగించే పనులను కాంట్రాక్టర్ శివయాదవ్, సాంబశివారెడ్డిలు ప్రారంభించారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఆలయ అధికా రులు తెలిపారు. త్వరలోనే నూతన ఆలయానికి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.

## నాగర్పమ్మ కొలుపులకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 3)

ఉలవపాడు మండలం చాకిచెర్లలో గురువారం మధ్యాహ్నం జరిగిన నాగర్పమ్మ కొలుపులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, పార్టీ నేతలు ఎందేటి శ్రీను, భాస్కర్, తాడితోటి రవి, రఘురామయ్య, రవి, ప్రసాదు, మండలంలోని పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### జిడిఏ ఏపీ, జీఎంసీ, జిజిహెచ్ ఒంగోలు ఆధ్వర్యంలో నిరసన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)




ప్రభుత్వ వైద్యుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం జిడిఏ ఏపి, జీఎంసీ, జిజిహెచ్ ఒంగోలు ఆధ్వర్యంలో వైద్యులు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిడిఏ ఏపీ అధ్యక్షులు డాక్టర్ డి ఏడుకొండలరావు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. వైద్యులు ప్రధానంగా 2016 జనవరి 1 నుంచి యూజీసీ పిఆర్‌సి బకాయిలను వెంటనే చెల్లించాలని, డిపిహెచ్, డిఎస్‌హెచ్ వైద్యులకు డైనమిక్ క్యాష్ విధానాన్ని అమలు చేయాలని, సీనియారిటీ ఆధారంగా సకాలంలో పదోన్నతులు కల్పించాలని, అర్హత కలిగిన వైద్యులందరికీ ఎన్‌పిపిఏ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాన్ క్లినికల్ విభాగంలోని ఎంఎస్‌సి అర్హత ఉన్న వారిని నియమించడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని డాక్టర్ డి ఏడుకొండలరావు కోరారు. "వైద్యులకు న్యాయం-వైద్య వ్యవస్థకు బలోపేతం-ప్రజలకు మెరుగైన వైద్యం" అనే లక్ష్యంతో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా కృషి చేస్తామని వైద్యులు తెలిపారు. ఈ ఆందోళనలో డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ పి నటరాజ్, డాక్టర్ కె వెంకటేశ్వరరావు, డాక్టర్ మస్తాన్ భాష, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రంజిత్ భాష, డాక్టర్ రామస్వామి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రాజమ్మ, ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల న్యాయమైన కోరికలను నెరవేర్చాలి

## మైదుకూరు తాలూకా ఏపిఎన్‌జిఓ అత్యవసర సమావేశం






**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 3)**

ఉద్యోగుల న్యాయమైన హక్కులు, పెండింగ్ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని ఏపి ఎన్‌జిఓ మైదుకూరు తాలూకా అధ్యక్షుడు గజ్జల చంద్రమౌళి డిమాండ్ చేశారు. గురువారం మైదుకూరు ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో మైదుకూరు తాలూకా యూనిట్ అత్యవసర సమావేశం అధ్యక్షులు చంద్రమౌళి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏపి ఎన్‌జిఓ, ఏపి జెఎసి లు దాదాపు 200 సంఘాలతో 80 నుండి 90 శాతం ప్రాతినిధ్యం వహించే అతిపెద్ద వ్యవస్థలని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్‌ల బకాయిలతో పాటు ఐదు పెండింగ్ డిఏలు, పిఆర్‌సి అంశాలను రాష్ట్ర నాయకులు అలపర్తి విద్యాసాగర్, డివి రమణ పలుమార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. రెండేళ్లు గడిచినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఉద్యోగులు సహనం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంఘ కార్యదర్శి మాచనూరు రాఘవయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఉద్యోగులకు తక్షణమే 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 5వ తేదీన రాష్ట్ర నాయకత్వం తీసుకోబోయే కార్యాచరణ నిర్ణయానికి మైదుకూరు తాలూకా యూనిట్ పూర్తిస్థాయిలో కట్టుబడి ఉంటుందని, ఉద్యోగులంతా ఏకతాటిపై నిలబడాలని పిలుపునిచ్చారు. కోశాధికారి లక్కినేని బాబు మాట్లాడుతూ.. ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ నెల 5వ తేదీ లోపు ప్రభుత్వం రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు పిలవకపోతే, రాష్ట్ర కమిటీ ప్రకటించే భవిష్యత్తు పోరాట కార్యక్రమాలకు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎన్‌జిఓ అసోసియేట్ ప్రెసిడెంట్ అర్జున్, ఉపాధ్యక్షులు పెంచల్‌రెడ్డి, రాజన్న, గురు ప్రసాద్, సుజాత, సంయుక్త కార్యదర్శులు రామ గుప్తా, మునెయ్య, తులసమ్మ, ఎలిషమ్మ, ఉమాదేవి, మాధవి, జిల్లా కౌన్సిలర్ జనార్ధన్‌రావు, ఉమెన్ వింగ్ సెక్రటరీ బిజె పద్మావతి, తాలూకా యూనిట్ సభ్యులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన కమిటీకి సత్కారం

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టంబర్ 3)**

నెల్లూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునగా నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా వాయుగుండ్ల వెంకటేశ్వర్లు, సెక్రటరీ కోట రమేష్, ట్రెజరర్ ఆడిటర్ జొన్నలగడ్డ చలపతిరావులు కర్నూలు నుండి నెల్లూరుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో మార్గమధ్యంలో బద్వేల్ పట్టణంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, ట్రెజరర్ పబ్బతి చంద్రశేఖర్, జిల్లా వైస్ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ జొన్నలగడ్డ సుధాకర్, బండారు సురేష్ బాబుతో పాటు పలువురు వారికి సాదరంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.









# అన్యాయంగా దాడి చేసిన ఎస్ఐ రాంబాబును వెంటనే సస్పెండ్ చేయాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)**

లింగసముద్రం మండలంలో తీవ్ర కలకలం రేగింది. స్థానిక ఎస్ఐ రాంబాబు తమ పై అకారణంగా దాడి చేసి, దుర్భాషలాడారంటూ ఓ నిరుపేద మహిళ మల్లె రమణమ్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నెల 21న ఇంట్లో వరలక్ష్మి వ్రతం చేసుకుంటుండగా ఎస్ఐ రాంబాబు తమ ఇంటికి వచ్చారని, ఇంట్లో గంజాయి ఉందంటూ సోదాలు నిర్వహించారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఏమీ దొరకకపోవడంతో మిద్దెపై ఏదో బాటిల్ ఉందని చెప్పారని, అసలు అందులో ఏముందో కూడా తమకు చూపించకుండానే తమపై, తమ పిల్లలపై తీవ్రంగా దాడి చేశారని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. రాత్రంతా స్టేషన్‌లో ఉంచి చిత్రహింసలకు గురిచేశారని, తమతో పాత కక్షలు ఉన్న కొందరితో కుమ్మక్కై ఎస్ఐ ఈ దారుణానికి ఒడిగట్టారని ఆమె ఆరోపిస్తున్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవించే తమకు గంజాయితో ఎలాంటి సంబంధం లేదని, అన్యాయంగా దాడి చేసిన ఎస్ఐ రాంబాబును వెంటనే సస్పెండ్ చేసి, ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని బాధితురాలు డిమాండ్ చేస్తున్నారు.





# రావినూతలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల పై గ్రామసభ



**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, సెప్టెంబర్ 3)**

రావినూతల గ్రామంలో గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, జాబితాలో ఉన్న అభ్యంతరాలు, మార్పులు, చేర్పులపై వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామసభలో ఎండీవో హనుమంతరావు పాల్గొని ఓటరు జాబితాను పరిశీలించారు. ఓటరు జాబితా తయారీ, సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జాబితాలో పేర్లు లేకపోవడం, తప్పులు ఉండటం లేదా ఇతర అభ్యంతరాలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ దర్గా, సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు..ప్రగతికి మెట్లు

## పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం

## తహసీల్దార్ కొండా శిరీష




**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 3)**

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలి, అప్పుడే ప్రజా జీవితం ఆయురారోగ్యాలతో సుఖమయంగా ఉంటుందని తర్లుపాడు మండల తహసిల్దార్ కొండా శిరీష పేర్కొన్నారు. మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక సచివాలయ ఆవరణలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్, మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్‌ల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని తర్లుపాడుమండల జనసేన పార్టీఅధ్యక్షులు వెలుగు కాశీరావు ఆదేశాల మేరకు మండల జనసేనపార్టీ నాయకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దారు కొండా శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల జీవ ప్రాణులకు ప్రాణ వాయువును అందించే చెట్లను ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి ముంగిళ్ళలో, పరిసర ప్రాంతాలలో చెట్లను నాటుకొని వాటి ద్వారా విడుదల అయ్యే స్వచ్ఛమైన ఆక్సిజన్ మనకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటుకొని దేశ ప్రగతికి ప్రతి ఒక్కరు దోహదపడాలని ఆమె హితవు పలికారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో తహసిల్దార్ శిరీష, ఏఎస్ఐ మునాఫ్, గ్రామ సెక్రటరీ శ్రీహరి, వెల్ఫేర్ ఆఫీసర్ జె సుధీర్, వీఆర్వో నాగమణి, సచివాలయ సిబ్బంది రాధా, సౌజన్య, భవాని, రాజేశ్వరి, జనసేన పార్టీ నాయకులు గంజేరపల్లి మహేష్, వెన్నా రాజారామిరెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు, షేక్ అఫ్రోజ్ పఠాన్ కరీముల్లా, గుంటూ మోషే, ఎస్‌కె భాష, చీకటి శివకాశి, వెలుగొండయ్య, భీమనబోయిన మూగయ్యలు కలిసి సుమారు 40 మొక్కలను నాటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# అవసరమైన వారికి అండగా నిలవడమే లక్ష్యం

**(షణ్ముఖ వెలుగు, చీరాల, సెప్టెంబర్ 3)**



బాపట్ల జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు సహకారంతో అడ్వకేట్ చేబ్రోలు రాజేశ్వరికి కంప్యూటర్‌ను అందజేశారు. సమాజ అభ్యున్నతికి, అవసరమైన వారికి అండగా నిలవడమే తమ లక్ష్యమని ఐవీఎఫ్ నాయకులు తెలిపారు. భవిష్యత్‌లోనూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ మరింత మందికి సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ మామిడిపాక హరిప్రసాద్, జిల్లా అధ్యక్షులు దోగిపర్తి బాలకృష్ణ, టీడీపీ చీరాల టౌన్ అధ్యక్షులు దోగిపర్తి సురేష్, ఐవీఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ గొంట్ల కోమలి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తమ్మన పవన్‌కుమార్, యువజన విభాగ గౌరవ అధ్యక్షులు కుమ్మరగుంట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మునగా నాగేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టంబర్ 3)**

నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా మునగ నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా వాయుగుండ్ల వెంకటేశ్వర్లు, సెక్రటరీగా కోటా రమేష్, ట్రెజరర్‌గా ఆడిటర్ జొన్నలగడ్డ చలపతిరావు ఏకగ్రీవంగా గురువారం మాజీ రాజ్యసభ సభ్యులు, మహాసభ గౌరవ చైర్మన్ టిజి వెంకటేష్, మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ గా నియమితులైన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు గౌరవ మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్, అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య లను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాళతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కమిటీగా నియమితులైన ప్రతి ఒక్కరూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. నెల్లూరు జిల్లాలో నిరుపేద మధ్య తరగతి ఆర్యవైశ్యులను గుర్తించి వారికి ఏ అవసరం వచ్చిన వారికి అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్యవైశ్య సంఘంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా తాము ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం నెల్లూరు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మునగా నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులు వాయుగుండ్ల వెంకటేశ్వర్లు, సెక్రెటరీ కోటా రమేష్, ట్రెజరర్ జొన్నలగడ్డ చలపతిరావు మాట్లాడుతూ మహాసభ పెద్దలు తమ పై నమ్మకంతో జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. తమ పై బాధ్యతతో ఇంత పదవిని అప్పగించినందుకు తాము నెల్లూరు జిల్లాలోని ఆర్యవైశ్యుల అందరికీ అందు బాటులో ఉంటు వారి, వారి సమస్యల పరిష్కారానికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఇందుకు సహకరించిన మహాసభ పెద్దలందరికీ కూడా తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.








On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్చలకు ఆహ్వానించాలి

## ఏపీయన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

ఒంగోలులోని ఏపీఎన్‌జిఓ అసోసియేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమ్మడి ప్రకాశం జిల్లా తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం సభ్యులు ఒంగోలు యన్‌జిఓ హోమ్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సమావేశం ప్రభుత్వం చర్చలను ప్రారంభించి ఉద్యోగుల న్యాయమైన అపరిష్కృతంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చర్చలు మాత్రమే ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం అని ప్రభుత్వం ముందుకు రానిచో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఉద్యమానికి అందరం సిద్ధంగా ఉండాలని తీర్మానించారు. ప్రభుత్వం వెంటనే 01-07-2023 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీ కమిషన్ వేసి ఇంటీరియం రిలీఫ్‌ను ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 5 డిఏలను వెంటనే రిలీజ్ చేయాలని, అదే విధంగా డిఏ అరియర్స్ ను వెంటనే పేమెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌ను వెంటనే పేమెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపియస్ ను రద్దు పరచాలని, హెల్త్ కార్డులు ఉపయోగకరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్కాపురం పట్టణానికి 16% ఇంటి అద్దె అలవెన్సు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, హెచ్ఆర్ఏ సాధించిన రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పై రాజీలేని వైఖరితో ఉండే రాష్ట్ర జేఏసి చైర్మెన్ ఏ విద్యాసాగర్ నేతృత్వంలో 05-09-2026న విజయవాడలో జరుగబోయే రాష్ట్ర జేఏసి కార్యవర్గ సమావేశం మేరకు తదుపరి కార్యాచరణకు కట్టుబడి పనిచేయాలని జిల్లా కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడాలి. లేని







పక్షంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఎ విద్యాసాగర్, సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి డివి రమణ, ఎప్పుడు ఏ కార్యచరణ కు ఆదేశించిన సిద్ధంగా ఉండాలని తీర్మానించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉద్యోగులు యొక్క పెండింగ్ బకాయిలు, మెమో 57 అమలు చేయడం వంటి సానుకూల నిర్ణయాలు తీసుకున్నప్పటికీ ఉద్యోగుల యొక్క పిఆర్‌సి, ఐఆర్, డిఏ అరియర్స్, సరెండరు లీవులు పేమెంట్ పెండింగ్ వంటి సమస్యలు పేరుకుపోయి ఉన్నందున ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి, పెండింగ్ సమస్యల పై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చర్చలు, సంప్రదింపుల ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ నాయకత్వంలో బాధ్యతాయుతమైన ప్రధాన వ్యవస్థగా సంఘంగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించని పక్షంలో ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తదుపరి రాష్ట్ర నాయకత్వం నిర్ణయం మేరకు సిద్ధంగా ఉండాలని, తాలూకా యూనిట్‌లు సిద్ధంగా ఉండాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె శివకుమార్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి కృష్ణ కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు తోట శ్రీనివాసు, పి రామాంజనేయులు, బి విజయ్ కుమార్, ఆర్ దీపక్ కుమార్, కె కోటేశ్వరమ్మ సంయుక్త కార్యదర్శులు మాగం శ్రీనివాస రావు, దామా వెంటేశ్వర రావు, డి మధుసూదన రెడ్డి, కె రాజేష్ బాబు, వి హరిబాబు రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి మాధవి మరియు మార్కాపురం తాలుకా యూనిట్ అధ్యక్షులు బి వి శ్రీనివాస శాస్త్రి, ఒంగోలు తాలూకా యూనిట్ ఆధ్యక్ష కార్యదర్శి లు కె మంజేష్, షేక్ మగ్దుమ్ షరీఫ్, పొదిలి, మార్కాపురం, కందుకూరు, గిద్దలూరు, కంభం, కనిగిరి, అద్దంకి, దర్శి, చీమకుర్తి తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీ లావు మాదిగలకు క్షమాపణ చెప్పాలి

## ఎమ్మార్పీఎస్ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 3)

నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాదిగలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక క్రిస్టియన్ పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత నెల 27వ తేదీన చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి సంఘీభావంగా వారి కుటుంబాలకు న్యాయం జరగాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 32 గంటలు హైవే రోడ్డు దిగ్భందనం చేయడం జరిగింది. ఈ విషయంపై ఎంపీ రాజకీయ నిరుద్యోగులు ఇలాంటి వాటికి పాల్పడతారని మాట్లాడారని మాదిగలకు ఎంపి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మీకు రాజకీయ ఉద్యోగం ఇచ్చింది మాదిగలేనని మీరు ఎమ్మార్పీఎస్ జెండాను పట్టుకొని ప్రచారం చేసిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు.మందకృష్ణ మాదిగ చిలకలూరిపేట చేరుకొని మృతుల కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియో, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పొలం, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన తర్వాతనే సీఎం 10 లక్షలు ప్రకటించారని,

అది కూడా మేమే ఇప్పించినట్లుగా మీరు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు చెప్పుకున్నారని మేము ఇప్పిస్తామని మీరు ముందుగా చెప్పి ఉంటే మేము రోడ్డు ఎక్కే వాళ్ళం కాదు కదా అని అన్నారు. ఇప్పటికైనా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాదిగలకు క్షమాపణ చెప్పాలని లేకపోతే మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించి 2029 ఎన్నికలలో మీ పునాదిని కదిలించే కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు దుడ్డు రామకృష్ణ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు కనుమూరి కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల డానియెల్ మాదిగ, మాచర్ల మండలం ఇన్చార్జి మాచర్ల రూబెన్ మాదిగ, టౌన్ అధ్యక్షులు బొల్లెద్దుల బాబు మాదిగ, మాచర్ల పవన్, రాయపాటి బాబు, పెనపాటి సాగర్, కలివెల రమేష్, జీవన్, ఆలేటి యలమంద, తీగల శ్రీను, తీగల కోటయ్య, కెనడి, తదితరులు పాల్గొన్నారు.

# నోటీసు బోర్డులో ఓటర్ల జాబితా



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 3)

మున్సిపల్ సాధారణ ఎన్నికలు 2026ను పురస్కరించుకుని, మైదుకూరు పురపాలక సంఘం పరిధిలోని మొత్తం 32 వార్డులకు సంబంధించిన ఫోటో ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. ఓటర్లు తమ పేర్లు, వివరాలు సరిచూసుకోవడానికి జాబితాలను మైదుకూరు మున్సిపల్, తహశీల్దార్ కార్యాలయాలు, బద్వేలు ఆర్‌డిఓ కార్యాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. పట్టణ ప్రజలు, ఓటర్లు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ వివరాలను సరిచూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

# కేసీలింగాయపల్లిలో పేకాట శిబిరం పై పోలీసుల దాడి 10 మంది అరెస్ట్, రూ.61,200 నగదు స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 3)

మైదుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసీలింగాయపల్లి గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి, 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేసీలింగాయపల్లి గ్రామంలో ఒకరి ఇంట్లో పేకాట ఆడిస్తున్నట్లు మైదుకూరు సిఐ రమణరెడ్డికి పక్కా సమాచారం అందింది. సిఐ ఆదేశాల మేరకు ఎస్ఐ కత్తి వెంకటరమణ, పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని మైదుకూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుండి రూ.61,200ల నగదుతో పాటు 52 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. జూద క్రీడలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

## ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలుకు వచ్చిన ఆయన ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమై ఉద్యోగుల సమస్యలు, హక్కుల సాధన కోసం చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో 29 డిమాండ్లతో దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు, పీఆర్‌సీ బకాయిలు, సరెండర్ లీవ్, ఈఎల్, ఎస్ఎల్, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు న్యాయం చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బొప్పరాజు వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం చేపట్టే ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు (ఐ/సి) జి ఆంజనేయులు, కార్యదర్శి పోలయ్య, ట్రెజరర్ బాలసుబ్రమణ్య కుమార్, రాష్ట్ర నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్షుడు ఎస్ మల్లేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ చైర్‌పర్సన్ శివకుమారిరెడ్డి, ప్రకాశం జిల్లా ఉమెన్ వింగ్ చైర్‌పర్సన్ ఎస్ జయలక్ష్మి, కార్యదర్శి ఎస్ శ్రీదేవి, కలెక్టరేట్ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బి సత్య శ్రీనివాస్, ఏపీ జేఏసీ అమరావతి వైస్ ప్రెసిడెంట్ ఊతకోలు శ్రీనివాసరావు, జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్షుడు కే వెంకటేశ్వర్లు, జిల్లా డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది, ఆర్టీసీ, కోఆపరేటివ్ శాఖ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.












# కనిగిరి పురపాలక సంఘం వార్డు వారీ ఫోటో ఓటర్ల జాబితా ప్రచురణ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 3)

పురపాలక సంఘంలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన సూచనల మేరకు కనిగిరి పురపాలక సంఘంలోని 32 వార్డులకు సంబంధించి వార్డు వారీ ఫోటో ఓటర్ల జాబితాలు సిద్ధం చేసి గురువారం ప్రచురించడం జరిగిందని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఓటర్ల జాబితాలు 01-01-2026 ను అర్హత తేదీగా తీసుకొని సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం యొక్క తాజా ఓటర్ల జాబితా నుండి, వార్డు డీలిమిటేషన్‌కు అనుగుణంగా సిద్ధం చేశామని తెలిపారు. ప్రజల పరిశీలన నిమిత్తం వార్డు వారీ ఓటర్ల జాబితాలను పురపాలసంఘం కార్యాలయం, పట్టణంలోని వేర్వేరు ప్రభుత్వ కార్యాలయములలో నోటీసు బోర్డులపై అందుబాటులో ఉంచడం జరిగింది. ఎన్నికల జాబితాలో తమ పేరు, చిరునామా లేదా ఇతర వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిని సంప్రదించి, నిబంధనల ప్రకారం క్లెయిమ్, అబ్జెక్షన్ దాఖలు చేయవలసి ఉంటుందని తెలిపారు. కనిగిరి పురపాలక సంఘ పరిధిలోని ఓటర్లు తమకు సంబంధించిన వార్డు ఓటర్ల జాబితాను పరిశీలించి, తమ పేరు, వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మేనేజర్ పూర్ణిమ, ఆర్ఐ వెంకటేష్, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ అసిస్టెంట్ కేశవ, ఇంచార్జ్ టిపిబిఓ కృష్ణ, వార్డు ప్లానింగ్ సెక్రెటరీలు, మునిసిపల్ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయ సూపర్ మార్కెట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

ఒంగోలు నగరంలోని మంగమూరు రోడ్డులో ఉన్న ఉషోదయ సూపర్ మార్కెట్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు గురువారం తనిఖీ చేశారు.





స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానం, పరిశుభ్రత, తదితర అంశాలను పరిశీలించారు.

ఈ తనిఖీల్లో ఐఏఎస్ అధికారి అరుణ్‌బాబు, ఐపీఎం డైరెక్టర్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శివతేజ, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహార పదార్థాలు అందేలా నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.